


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 8 జనవరి 2026 పేజీలు 10


## చైనీస్ మాంజాపై ఉక్కుపాదం

▶▶ వీటిని విక్రయించినా ▶▶ నిల్వ చేసిన క్రిమినల్ కేసులు నమోదు

▶▶ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్

సూర్య ఎఫెక్ట్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సంక్రాంతి పండుగ వేళ నిషేధిత చైనీస మాంజా విక్రయాలు,వాడకంపై కఠినంగా వ్యవహరిస్తున్నట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ హెచ్చరించారు. పక్షుల స్వేచ్ఛకు,అమాయక వాహనాదారుల ప్రాణాలకు ముప్పు పరిణమిస్తున్న ఈ ప్రమాదకరమైన మాంజాను ఏవరైనా రహస్యంగా విక్రయించినా,నిల్వ ఉంచినా ఉపేక్షించేదిలేదని ఆయన స్పష్టంచేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదుచేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకంంటామని ఆయన హెచ్చరించారు. చైనీస్ మాంజా నియంత్రణ, తీసుకోవల్సిన చర్యలపై క్షేత్రస్థాయి అధికారులకు నగర పోలీస్ కమీషనర్ సజ్జనర్ స్ఫష్టమైన ఆదేశాలు జారీచేశారు. పండుగ వేళ పతంగులను ఏగురవేయడం సంప్రదాయమే,అయినప్పటికి, అది ఇతరుల ప్రాణాలకు ముప్పుగా మారకూడదని ఆయన హితవు పలికారు. మిగతా 2లో

## వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ భవన నిర్మాణ స్థలం పరిశీలన

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడండి – అధికారులకు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సూచన



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్ : డివిజన్ పరిధిలోని ఎస్పీఆర్‌హిల్స్ ప్లేగ్రౌండ్ ఆవరణలో చేపట్టనున్న వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ భవన నిర్మాణ స్థలాన్ని సంబంధిత శాఖ అధికారులు, స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డితో కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసనసభ్యులు వల్లాల నవీన్ యాదవ్ బుధవారం పరిశీలించారు. ఈ మేరకు స్థానికంగా అలాగే చుట్టు ప్రక్క బస్తీలకు చెందిన యువకులు క్రీడలు ఆడడానికి అలాగే బతుకమ్మ, క్రిస్మస్, రంజాన్ తదితర పండుగల వేడుకలకు ఉపయోగపడుతున్న ప్లేగ్రౌండ్‌లో ఈ భవనం నిర్మాణం చేపడితే ఇబ్బందులు కలిగే అవకాశం ఉంటుందని స్థానిక ప్రజలు నవీన్ యాదవ్ దృష్టికి తీసుకవచ్చారు. అనంతరం నవీన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పాలనలో ఎవ్వరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడడానికి నేడు ఇక్కడికి రావడం జరిగింది. క్వారీ స్థలాన్ని పరిశీలించి అనువైన చోట నిర్మాణం చేపట్టడానికి కృషి చేస్తున్నామని ప్రజలకు స్పష్టం చేస్తు గ్రౌండ్ ప్రక్కన గల స్థలంలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ భవనం నిర్మాణం విషయం పరిశీలించాలని అధికారులకు సూచించారు. హాస్టల్‌లో అవసరమైన మౌలిక వసతులు, భద్రత ఏర్పాట్లపై వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు మాధవి, నర్సింగ్ రావు, అక్కేశ్వరరావు, బీమ్లా నాయక్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## గుడిసెవాసులకు మాజీ మంత్రి భరోసా

-దాసారం బస్తీలో తలసాని శ్రీనివాస్ యాదవ్ పర్యటన



అమీర్ పేట,మేజర్ న్యూస్:సనత్ నగర్ డివిజనులోని దాసారం బస్తీలోని గుడిసెల ప్రాంతం వివాదానికి కేంద్రంగా మారింది.ఏపీ వక్ఫ్ బోర్డుతో పాటు కొందరు ప్రైవేటు వ్యక్తులు స్థలం తమదంటూ వాదిస్తున్నారు.అంతేకాకుండా గుడిసెవాసులను అక్కడి నుంచి తరలివెళ్లాలని హెచ్చరిస్తున్నారు.ఈ నేపథ్యంలో వారు మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు తమ సమస్యను మొరపెట్టుకున్నారు.దశాబ్దాలుగా ఇక్కడ నివాసం ఉంటున్నామని..చెత్త సేకరణ చేస్తూ పారిశుద్ధ్య నిర్వహణలో భాగస్వాములవుతున్నామని చెప్పారు. మిగతా 2లో

## రిజర్వేషన్లు పెంచాకనే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరపాలి

▶▶ కోర్టులో కేవలం సర్పంచ్ ఎన్నికలకు మాత్రమే పర్మిషన్ ▶▶ బీసీలను కాంగ్రెస్ మోసం చేసింది ▶▶ బీసీల హామీలు అసెంబ్లీలో చర్చించలేదు

▶▶ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య ▶▶ చట్టబద్ధ రిజర్వేషన్లు కల్పించాలి

▶▶ రెండు కోట్ల బీసీల తరపన ▶▶ మా నిరసన తెలుపుతున్నాం

▶▶ మాజీ శాసనమండలి చైర్మన్ మధుసూదనా చారి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని బీసీ జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. హైకోర్టు కేవలం సర్పంచ్ ఎన్నికలకు మాత్రమే పర్మిషన్ ఇచ్చిందని గుర్తు చేశారు. మిగతా 2లో

# గుడిసెవాసులకు మాజీ మంత్రి భరోసా




**మొదటిపేజీ తరువాయి...** అకస్మాత్తుగా వచ్చి తమను ఖాళీ చేయమంటే ఎక్కడకు వెళ్లాలో దిక్కుతోచడం లేదని వాపోయారు.వారి గోడు విన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులతో కలిసి దాసారం బస్తీలో బుధవారం పర్యటించారు. 2014లో తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి దాసారం బస్తీ గుడిసెవాసులకు అండగా నిలుస్తున్నానని తెలిపారు.విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు.దశాబ్దాలుగా ఇక్కడే ఉంటూ ఓటు హక్కును కూడా గుడిసెవాసులు వినియోగించుకుంటున్నారు అని చెప్పారు. కాబట్టి వారు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.అవసరమైతే వారి తరపున తాను న్యాయం పోరాటం చేస్తానని ప్రకటించారు.వారికి న్యాయం జరిగేలా చూస్తానని భరోసాను కల్పించారు. అయితే గుడిసెవాసులు ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దాని వల్ల వారితో పాటు పరిసర ప్రాంతాల్లో నివాసితులు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ అమీర్ పేట సర్కిల్ డీసీ సుజాత,టౌన్ ప్లానింగ్ ఏసీపీ రమేశ్,ఆర్ఐ సుధీర్,మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి,దాసారం బస్తీవాసులు తిరుమలయ్య, తిమ్మన్న,నాయకులు సురేశ్ గౌడ్,కరుణాకర్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,సంతోష్ కుమార్,ఖలీల్, శేఖర్,రాజేశ్ ముదిరాజ్,జమీర్ తదితరులున్నారు.

# రిజర్వేషన్లు పెంచాకనే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరపాలి

**మొదటిపేజీ తరువాయి...** బుధవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో 14 బీసీ సంఘాలు, వివిధ కుల సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసన మండలి చైర్మన్ మధుసూదనా చారి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సహజ న్యాయం, మానవత్వం అర్థం తెలియదని అన్నారు. గత రెండు ఏండ్లుగా 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామంటూ బీసీలను మోసం చేస్తూ వస్తున్నారని అన్నారు. శాసనసభ, శాసనమండలిలో బీసీల హామీలను ఏమాత్రం చర్చించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందన్నారు. చట్టబద్ధ రిజర్వేషన్లు లేకుండా ఎన్నికలు జరపొద్దని హెచ్చరించారు. అనంతరం ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని సర్పంచ్ ఎన్నికల్లో బీసీలు తమ ఓట్లతో బుద్ధి చెప్పారన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ , సిద్ధరామయ్య, రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలను మరిచారని అన్నారు. కెసిఆర్ లాంటి సమర్థుడినే బీసీలు ఓడిచ్చారని అన్నారు. మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇన్ఫర్మేషన్ శాఖ ల్లో జనాభాకు సరిపడా బీసీ ప్రతినిధులు లేరని అన్నారు. స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ లలో బీసీలకు ద్రోహం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం చట్టబద్ధ రిజర్వేషన్లను కల్పించకుండా ఎన్నికలకు పోతే ఇవే చివరి ఎన్నికలు అవుతాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశం, బీసీ జేఏసీ కన్వీనర్ కొండ దేవయ్య, బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు అనంతయ్య, విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పగిళ్ల సతీష్, తెలంగాణ బీసీ సంఘం అధ్యక్షులు రాజేందర్, తిరుమలగిరి అశోక్, ఎత్తిరి భీమ్ రాజ్, నిఖిల్ పటేల్, అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## శివాలిక్ బ్యాంక్‌తో పీ.ఎన్.బీ మెట్‌లైఫ్ భాగస్వామ్యం

pnb MetLife
Milkar life aage badhaein

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పీ.ఎన్.బీ మెట్‌లైఫ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్(పీ.ఎన్.బీ మెట్‌లైఫ్), భారత దేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థలలో ఒకటి, సెమీ-అర్బన్, గ్రామీణ భారత దేశంలో బీమా సదుపాయాన్ని విస్తరించే లక్ష్యంతో శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు పీ.ఎన్.బీ మెట్‌లైఫ్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ సమీర్ బన్సాల్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశంలోని గ్రామీణ, తక్కువ సేవలందించే ప్రాంతాల్లో మరిన్ని కుటుంబాలకు జీవిత బీమా రక్షణను విస్తరించేందుకు శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌తో భాగస్వామ్యం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎండి, సిఇఒ అన్షుల్ స్వామి మాట్లాడుతూ పీ.ఎన్.బీ మెట్‌లైఫ్‌తో ఈ భాగస్వామ్యం తమ బ్యాంకింగ్ సేవలతో పాటు సమగ్ర జీవిత బీమా పరిష్కారాలు, ఆర్థిక సేవలు దీర్ఘకాలంలో వినియోగదారులకు బలమైన ఆర్థిక భద్రతను నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

# చైనీస్ మాంజాపై ఉక్కుపాదం


సూర్య
07 Jan 2026 - Page 1
వామ్మో! చైనా మాంజా...
ఎవరిని ఏమేరకు గాయాలపాలు చేస్తోందో....!
చైనా మాంజామీద ఉక్కుపాదం మోపిన నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనార్....
చైనా మాంజా వాడకంపై బస్తీలో అవగాహన కల్పిస్తున్న పాత నగరం పోలీసులు....
చైనా మాంజా గాయాలనుంచి బయటపడాలంటే తప్పని సరిగ్గా హెల్మెట్ ధరించవల్సిందే.....!
సూర్య
07 Jan 2026 - Page 2
బుధవారం
7 జనవరి 2026
వామ్మో! చైనా మాంజా...

**మొదటిపేజీ తరువాయి...** చైనీస్ మాంజా పర్యవరణానికి తీవ్ర హాని కలిగిస్తోందని, ఇది మట్టిలో కలిసిపోక ఏళ్ళ తరబడి అలాగే ఉండిపోతుందని, పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 ప్రకారం ప్రభుత్వం చైనీస్ మాంజా తయారి,విక్రయ,నిల్వ వినియోగంపై పూర్తిస్థాయి నిషేధం విధించిందని ఆయన గుర్తు చేశారు. ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేసేందుకు నగర వ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు, నగరంలోని అన్ని జోన్లలోని కైట్స్ విక్రయ కేంద్రాలు, చిన్న కిరాణా దుకాణాలు, అనుమానిత గోదాములపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహిస్తారని ఆయన స్పష్టం చేశారు. కేవలం విక్రయదారులే కాకుండా ఇతర రాష్ట్రాలనుంచి నగరానికి అక్రమంగా ఈ నిషేధిత మాంజాను రవాణా చేస్తున్న ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీలు, పార్శిల్ సర్వీసులపైనా నిఘా పెంచామని, వారి ప్రమేయం ఉన్నట్లు తేలితే ఏజెన్సీ యాజమానులపైనా కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని, చైనీస్ మాంజాలో ప్లాస్టిక్ ఇతర సింథటిక్ పదార్థాలతోపాటు గాజు పెంకుల మిశ్రమం పూతగా ఉంటుందని, దీనివల్ల ద్విచక్రవాహనాదారుల మెడలు తెగిపోవడంతోపాటు,పిల్లల వేళ్లు తెగిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళనను వ్యక్తంచేశారు. ఇందులో ఉండే మెటాలిక్ పదార్థాల విద్యుత్ తీగలకు తగిలినప్పుడు షాక్ కొట్టి పిల్లలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, దయచేసి తల్లిదండ్రులు తమ పిల్లలకు సంప్రదాయ నూలు దారాలను మాత్రమే ఇచ్చి ప్రోత్సహించాలని ఆయన కోరారు. నగర పౌరులుకూడా సామాజిక బాధ్యతతో వ్యవహారించాలని, మీ పరిసర ప్రాంతాల్లో ఏవరైనా గుట్టుచపపుడు కాకుండా నిషేధిత చైనీస్ మాంజాను విక్రయిస్తున్నట్లు ,లేదా నిల్వ చేసినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100కు ఫోన్‌చేసిగాని, హైదరాబాద్ పోలీస్ వాట్సాప్ నెం.91-9490616555 లేదా స్థానిక పోలీసులకు తగిన సమాచారం అందించాలని,తగిన సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

## నానాహిల్స్ యూత్ ఆధ్వర్యంలో సెహరా ముబారక్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి దర్గా ఉర్సు ఉత్సవాలు పురస్కరించు కుని నానా హిల్స్ యూత్ సభ్యులు ఎండి సమి,ఎండి సనోబర్ ఆధ్వర్యంలో సెహరా ఊరేగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నానా హిల్స్, ఆర్టీసీ కాలనీ, సుభాష్ నగర్, షఫీ నగర్ లలో ఊరేగింపు నిర్వహించారు. అనం తరం మౌలాలి దర్గాకు చేరుకుని పంజాబాబా ను దర్శించుకుని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అంతకు ముందు కార్యక్రమ నిర్వాహకులు, స్వాగత వేదికపై ముఖ్య అతిథులను శాలు వాతో ఘనంగా సన్మానించారు. సెహరా ముబారక్ వేడుకలో ఎండీ ఖుద్దూస్, ఎండీ ఫరూక్, మహముదా బేగం,శ్రీనివాస్, మహ మ్మద్, వెంకట్, అబ్దుల్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.




నూతన సంవత్సరం సందర్భంగా కేపిహెచ్‌బీ సీఐ రాజశేఖర్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రజలందరికీ భగవంతుని దీవెనలు, శాంతిసమృద్ధి కలగాలని వారు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# దోమల నివారణకు చర్యలు

### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేవరింటి మస్తాన్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం గాయత్రీనగర్ డివిజన్‌లో ఇబ్బందిగా మరిన దోమల నివారణకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవరింటి మస్తాన్ రెడ్డి చర్యలు తీసుకున్నారు. దోమల బెడదపై స్థానిక ప్రజల నుంచి ఫిర్యాదులు రావడంతో జీహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి ఎంటమాలజీ సిబ్బందిని పిలిపించి కాలనీల్లో పిచికారీ చేయించారు. దోమల నివారణ ముందు పిచికారీని దగ్గరుండి పరిశీలించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ సారథ్యంలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా మస్తాన్‌రెడ్డి చెప్పారు. డివిజన్ సమస్యలను నిరంతరం బండి రమేష్ దృష్టికి తీసుకునివెళుతున్నామని, ఆయన ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు ఇస్తూ పరిష్కరించేలా చూస్తున్నామని ఆయన తెలిపారు.

# ఘనంగా సావిత్రి పట్నాల జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు, విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర గౌరవ మహిళా అధ్యక్షురాలు పట్నాల సావిత్రి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బంధుమిత్రులు, విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు. అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర మహిళా గౌరవ అధ్యక్షురాలుగా పట్నాల సావిత్రి విశ్వకర్మల అభ్యున్నతి కోసం తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ ప్రచార కార్యదర్శి కొల్లోజు సురేష్‌చారి, గౌరవ సలహాదారులు కనపర్తి లక్ష్మణ్‌చారి, ఉపాధ్యక్షులు కాసోజు శ్రీనివాస్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి నేత గౌతమ్ రావు జన్మదిన వేడుకలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ .గౌతమ్ రావు జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు బర్కత్ పుర పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ కు చెందిన బిజెపి నేతలు అభిషేక్ యాదవ్, మల్లేష్, సుధాకర్ తదితరులు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువను కప్పి, పూల బొకేలు అందించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## మా టా సేవలను విస్తృత పరుస్తాం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :మాట అధ్యక్షుడు కిరణ్ దుగ్గాడి,మాట అమెరికన్ తెలుగు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ విజయ్ భాస్కర్ కలాల్ (న్యూజెర్సీ ) ఇండియా కోఆర్డినేటర్: డా. విజయ్ భాస్కర్ బోల్గాం, మల్లిక్ రావు బొల్లా (ఫిలడెల్ఫియా ) లు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ 600 గ్రామీణ విద్యార్థుల కోసం నిర్వహించిన కాన్వొకేషన్ కార్యక్రమంలో టాస్క్ మాట సంయుక్తంగా పాల్గొన్నాయి. విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. మొత్తం మంది తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇచ్చామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపయోగించిన పాఠ్య ప్రణాళిక మైక్రోసాఫ్ట్ ఆధారిత జావా బూట్‌క్యాంప్ గా ఉందని అని తెలిపారు. మాట ఆర్థిక సహకారం, టి ఏ ఎస్ కె శిక్షణ నైపుణ్యాలు కలవడం వల్ల ఈ విద్యార్థుల జీవితం ప్రొఫెషనల్ దిశగా మారుతుందని అన్నారు. ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగాలు పొందగల నైపుణ్యాలు విద్యార్థులకు అలవాడినట్లు చెప్పారు.

## శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**- రమ్య గ్రౌండ్ లో ముత్యాల ముగ్గుల పోటీలు...- 101 మందికి బహుమతులు..**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సంక్రాంతి సంబరాలు సందర్భంగా కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్ శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యూ ప్రీమియర్ టర్బో సర్వీసెస్ ప్రొప్రైటర్ జి.ఎల్.ఎన్ రెడ్డి , నితీష్ కన్స్ట్రక్షన్ ప్రొప్రైటర్ శ్రీ టి.సిహెచ్ గాలి రెడ్డి సౌజన్యంతో మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో 101 మంది మహిళలు పాల్గొన్నారు. ముగ్గులు వేసిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ వి, మౌనిక రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. న్యాయ నిర్ణయితలుగా సర్దార్ పటేల్ నగర్ కేకేఆర్ గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్వేత పాతూరి కెపిహెచ్బి రవీంద్ర భారతి స్కూల్ డీన్ శిరీష మండవ వ్యవహరించారు. అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివశక్తి శివశక్తి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టా నరసింగరావు, ఉపాధ్యక్షులు ఉప్పల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి కాముని నర్సింహారెడ్డి, ట్రెజరర్ జాలారి శివ నారాయణ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, ఏవి ,రమణారెడ్డి, రమ్య గ్రౌండ్ మిత్రబృందం సభ్యులు, అయినంపూడి శివ సత్యనారాయణ, షేక్ సత్తార్, కొల్లా శంకర్, అకనంబట్టు కుమార్ రెడ్డి, మోర్ల రామకృష్ణ, యలమంచిలి వెంకట సుబ్రహ్మణ్యేశ్వర రావు, ముప్పాళ్ళ సాంబశివరావు, యంపరాల సాంబశివరావు, బండారుపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## మల్కాజిగిరిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదిన సంబురాలు

**- మూడు రోజుల ముందుగానే జన్మోత్సవ సందడి షురూ...! -కేక్ కటింగ్‌లు , ఉచిత వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు**




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్ ఛార్జ్, సీనియర్ నేత, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు జన్మదిన సంబురాలు ఘనంగా ప్రారంభమైనాయి. 4 రోజుల ముందుగానే మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ అభిమాన నేత పుట్టినరోజు వేడుకలను నిర్వహించడం తో పాటుగా వివిధ సేవా కార్యక్రమాలకు తెర తీయగా, ఈ సంబురాలకు మైనంపల్లి హన్మం తరావు ముఖ్య అతిథిగా హాజరు కావడం మరో విశేషం. దీంతో మల్కాజిగిరిలో కాంగ్రె స్ శ్రేణులలో నూతనోత్సాహం వెల్లివిరిసింది.

**మౌలాలిలో...**

ఇందులో భాగంగా బుధవారం మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో మౌలాలి దర్గా వద్ద న్యాజ్ నిర్వహించారు. సెరా ఎక్కించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా మైనంపల్లి హన్మంతరావు హాజరై ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.

**వినాయక్ నగర్ డివిజన్ లో...**

వినాయక్ నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంతోషీమాత చౌరస్తాలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మైనంపల్లి హన్మంతరావు ప్రారంభించారు. ఈ శిబిరంలో నేత్ర, దంత, గుండె,కిడ్నీ పరీక్ష లతో పాటు ఉచితంగా బాడీ చెకప్ చేశారు. అవసరమైన వారికి సుమారు 250 మందికి ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. అదే విధంగా వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్ గూడాలో డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ యూసి బాయ్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన చేత కేక్ కటింగ్ చేయించి ఒకరినొకరు తినిపించుకున్నారు.

**మల్కాజిగిరి డివిజన్ లో....**

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన సంబురాలలో భాగంగా బుధవారం మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి ప్రైమరీ గర్ల్స్ హైస్కూల్లో విద్యార్థినిలకు షూస్, సాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమా నికి మైనంపల్లి హన్మంతరావు హాజరై విద్యార్థిని, ఉపాధ్యాయుల ఆనందోత్సాహాల మధ్య కేక్ కట్ చేసి వారికి తినిపించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు,ఉపాధ్యాయు లు మైనంపల్లికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

గురువారం నాడు కూడా మైనంపల్లి హన్మంతరావు పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జీడీ సంపత్ గౌడ్ తెలిపారు. సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న జీడి సంపత్ గౌడ్ ను మైనంపల్లి అభినందించారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం ఇన్ ఛార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, జీఎన్ వీ సతీష్ కుమార్, మౌలాలి డివిజన్ కంటెస్టెడ్ కార్పోరేటర్





పోతుల ఉమా మహే శ్వరి, మాజీ కౌన్సిలర్లు ఎస్ ఆర్ ప్రసాద్, ఇందిరా చంద్రశేఖర్, పిట్టల నాగరాజు, మల్కాజిగిరి, గౌతంనగర్, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ ల అధ్యక్షులు జీడి. సంపత్ గౌడ్, వైనాల ప్రవీ ణ్, నోరి.సత్యమూర్తి,సీనియర్ నాయకులు జీడి సత్యనారా యణ గౌడ్, గున్నాల అరుణ్ గౌడ్, హమీద్, ఫరీద్, సలీమ్, వెంక టేష్, షేక్ జాన్ బీ, షకీల్, రాందాస్ ముదిరాజ్, పిట్టల నాగరాజు బాలరాజ్ యాదవ్, ఆగమయ్య, ప్రసాద్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చరణ్ జిత్ గౌడ్, కొండాగౌడ్, భాస్కర్, మహేందర్ గౌడ్,రవీంద్ర రెడ్డి,శంకర్,శ్రీకాంత్ ముదిరాజ్, కుమార్, పార్థసారథి,నగేశ్ గౌడ్,శారద, నజియా, భూదేవి, లక్ష్మి, చీటి, శ్రీశైలం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు







## మైనర్ బాలికల పట్ల ప్రభుత్వ ఉద్యోగి అసభ్య ప్రవర్తన...



సోమాజిగూడ/మేజర్ న్యూస్: పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికల పట్ల ప్రభుత్వ ఉద్యోగి అసభ్య ప్రవర్తనకు పాల్పడ్డ ఘటన కలకలం రేపింది. ఉన్నత స్థాయి ప్రభుత్వ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి తన స్థాయిని మరచి మైనర్ బాలికలను వేధించిన వ్యవహారంలో పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు.

పోలీసుల వివరాల ప్రకారం, అసిఫ్ నగర్ పరిధిలోని మురాద్ నగర్‌కు చెందిన అల్తాఫ్ (37) పంజాగుట్ట ఎర్రమంజిల్ ప్రాంతంలోని ఒక ప్రభుత్వ విభాగంలో చీఫ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. పాఠశాల ముగిసిన అనంతరం బస్సు కోసం ఎదురు చూస్తున్న మైనర్ బాలికలను నిందితుడు అసభ్య పదజాలంతో వేధించినట్లు బాధిత బాలికల తల్లి తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ ఘటనను బాలికలు ఇంట్లో తమ తల్లికి చెప్పగా, వారు తెలిపిన వివరాల ఆధారంగా నిందితుడి ద్విచక్ర వాహనం నంబర్‌ను గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బాలికల వాంగ్మూలం, ఇతర ఆధారాల ఆధారంగా అల్తాఫ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

మైనర్ బాలికలపై ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఇన్స్పెక్టర్ రామకృష్ణ హెచ్చరించారు.

**IN THE COURT OF THE HON'BLE III ADDL SENIOR CIVIL JUDGE, R.R.DISTRICT, AT: L.B.NAGAR**
O.S. No. 822 OF 2025
Between:
JALLELA SARASWATHI AND ANOTHER ...PLAINTIFFS
and
K.RAVI KUMAR AND
ALL CONCERNED ...DEFENDANTS
NOTICE
To whomsoever it may concern, the above named Plaintiffs filed the above Suit to declare them as absolute owners and possessors of suit schedule property and also to declare them as legal heirs of deceased Late Jallela Krishna @ Jelalla Krishna died on 28-09-2018.The above said suit stands posted to 23-01-2026 for objections if any.
In case anybody has got any objections in the above matter, they may appear at 10.30 A.M on 23-01-2026 in the above mentioned Court either in person or through an authorized representative or an Advocate with their objections if any.
SCHEDULE OF PROPERTY
All that the piece and parcel of North part of plot No.22, bearing house No. 11-14- 15/3/1, admeasuring 120 Sq.Yds or 100.33 Sq.mtrs., in survey no.9/1/B, Ward No:11, Block No: 14,Situated at Haripuri Colony, Saroornagar Village & Revenue Mandal, Ranga Reddy District, under L.B.Nagar Municipality, and registration sub district Saroornagar and bounded by: NORTH 33' Wide Road & Plot No:22 Part. SOUTH Plot No:22 Part. EAST Plot No:22 Part. WEST Plot No:21.
(BY ORDER OF THE COURT)
**SRI P. VENKATESH,** Advocate
H.No.3-2-147/ 1, Sathavahana Nagar Colony, Road No.6,
L.B.Nagar, Hyderabad - 500 074.
Counsel for the Plaintiffs

**IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE R.R. DISTRICT AT L.B. NAGAR**
S.O.P. No. 36 of 2025
Between:
Masla Rajitha @Tailor Lakshmi Ben Jayesh Kumar ...Petitioner
And
1. M. Savithri & Two Others
2. All Concerned ...Respondents
To,
All Concerned
NOTICE
Please take Notice that the above named Petitioner filed the above Succession O.P. No. 36/2025 for Claiming Succession Certificate in respect of Shares of M. Renuka, D/o. Late M. Prakash of Rs. 93,779/-. The same is posted on 02-02-2026. If any Person/s have any Claim, Right, Interest / Objections if any over the said amount they may be present either themselves or their duly authorized Counsel to represent the matter on their behalf on 02-02-2026 at 10:30 AM before the Hon'ble Court along with all relevant Original Documents. Otherwise the matter will be decided in your absence as per the material available on record. Hence this Notice.
//BY ORDER OF THE COURT//
Place:L.B. Nagar
Date: 05-01-2026
**K. AMARENDER REDDY**
**K. AGNIHOTHRA REDDY**
Advocates
G-1, PMR Complex,
Gandimysamma X Roads.
Gandimysamma Dundigal Mandal,
Medchal District. Cell 9849474424
Counsel for Petitioners

# ఆహార కల్తీపై కఠినంగా వ్యవహారిస్తామని–ప్రజా ఆరోగ్యంతో చెలగాటమాడితే చర్యలు తప్పవు

## –నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్.....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగరంలో ఆహార కల్తీని ఇక ఏంతమాత్రం ఉపేక్షించేదిలేదని, ప్రజల ప్రాణాలతో చెలగాలమాడే వారిపై కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ హెచ్చరించారు. కల్తీ రక్కసిని కూకటివ్రేళ్ళతో పెకిలించేందుకు పోలీసు,ఫుడ్ సేఫ్ట్ అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలను రంగంలోకి దించుతున్నట్లు ఆయన చెప్పారు. ఆహార కల్తీని నిరోధించడానికి తీసుకోవల్సిన చర్యలపై బంజారహిల్స్‌లోని టిజిఐసిసిసిలో బుధవారం ఆహార భద్రతా విభాగం ఉన్నతాధికారులతో నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ అధ్యక్షతన సన్నాహాక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ఆహార కల్తీని తాము చిన్నపాటి నేరంగా చూడడంలేదని, ఇది ప్రజల ప్రాణాలమీదకుతెచ్చే హత్యయత్నంగానే పరిగణిస్తామని ఆయన తేల్చిచెప్పారు. కేవలం కల్తీ కేసుల్లో పదే పదే పట్టుబడితే,వారి వ్యాపార లైసెన్స్‌లను శాశ్వతంగా రద్దు చేయిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజా ఆరోగ్యానికి హాని తలపెట్టే కల్తీ మాఫియాపై పి.డి. యాక్ట్‌ను ప్రయోగించడానికికూడా వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు. కల్తీ జరుగుతున్నట్లు అనుమానంవస్తే, వెంటనే తగిన సమాచారం అందించేందుకు త్వరలోనే ప్రజలకు అందుబాటులోక ప్రత్యేక వాట్సాప్ లేదా టోల్ ఫ్రీ నెంబర్‌ను తీసుకువస్తున్నట్లు ఆయన చెప్పారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు సి.పి. ( క్రైమ్స్) శ్రీనివాసులు,జాయింట్ సి.పి. ట్రాఫిక్ జోయల్ డెవీస్, డి.సి.పి.లు శ్వేత ,అపూర్వరావు, రూపేష్ గైక్వాడ్ వైభవ్ రఘునాత్‌తోపాటు ఐపిఎం డైరెక్టర్ డా. శివలీల,డిఎఫ్‌సి రిటైర్డు విజయ్‌కుమార ఏ.ఎఫ్.సి.లు బాల్‌రాజు, ఆనంద్‌రావు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు జగ్గారెడ్డి, అన్ని జోన్ల డి.సి.పి.లు, అదనపు డి.సి.పి.లు తదితరులు పాల్గొన్నారు.

# ఎదుటివారి ప్రాణాలకు కూడా ముప్పు : ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ వై.వేణుగోపాల్ రెడ్డి



అమీర్ పేట,మేజర్ న్యూస్:మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల అలా డ్రైవింగ్ చేసేవారితో పాటు ఎదుటివారికి కూడా ముప్పు అని నార్త్ అండ్ వెస్ట్ జోన్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ వై.వేణుగోపాల్ రెడ్డి అన్నారు.ఇటీవల మద్యం సేవించి వాహనం నడుపుతూ ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో 20 మంది ద్విచక్ర వాహనదారులు పట్టుబడ్డారు.పట్టుబడిన వారికి న్యాయం స్థానం సామాజిక సేవ చేయాలని శిక్షను విధించింది.శిక్షను బుధవారం మైత్రివనం చౌరస్తాలో అమలు చేశారు.పట్టుబడిన వాహనదారులతో సామాజిక సేవ చేయించారు.ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ వేణుగోపాల్ రెడ్డి,పంజాగుట్ట ఏసీపీ కె.హరిప్రసాద్ స్వయంగా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం మత్తులో వాహనం నడపడం శిక్షార్హమైన నేరం అన్నారు.దాని వల్ల వాహనం నడిపేవారు తమ ప్రాణాలనే కాకుండా ఇతరుల ప్రాణాలను ముప్పులోకి నెట్టేస్తున్నారని పేర్కొన్నారు.కోర్టు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిలో పరివర్తన రావాలని వినూత్న శిక్షను విధించిందన్నారు.జైలుకు వెళ్లడం వల్ల వారిలో ఆత్మన్యూనత ఏర్పడే ప్రమాదం ఉందన్నారు.అందుకే వారితో సామాజిక సేవ చేయించడం ద్వారా పరివర్తన వస్తుందని అభిప్రాయపడ్డారు.కోర్టు ఆదేశాలను సమర్థవంతంగా అమలు చేసి...డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడినవారితో పాటు ప్రజలకు కూడా రహదారి నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.తద్వారా ఇరు పక్షాల లబ్ధి పొందుతాయని వివరించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై భవిష్యత్తులో కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.అనంతరం శిక్ష అనుభవించిన వాహనదారులు భవిష్యత్తులో మద్యం సేవించి వాహనాలు నడపబోమని ప్రతిజ్ఞ చేశారు.మద్యం సేవించి వాహనం నడపరాదు,మీ ప్రాణం మీ కుటుంబానికి ముఖ్యం అని వారు ప్రదర్శించిన ప్లకార్డులు చూసిన వారిలో సామాజిక స్పృహను పెంచాయి.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ శ్రీనివాస రెడ్డి, ట్రాఫిక్ పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి : మాజీ కేంద్ర మంత్రి

## సముద్రాల వేణుగోపాలచారి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 7 : సమాజంలో మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో ముఖ్యమని మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి అన్నారు. ఇటీవల నగరంలో జరిగిన ఆర్.ఎం.పి డాక్టర్ల ఆత్మీయ సమ్మేళనంలో డిఆర్ఎస్ లైఫ్ సైన్సెస్ సంస్థ న్యాచురల్స్ ప్రొడక్ట్స్‌ను సముద్రాల వేణుగోపాల చారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా మెడికల్ ఫీల్డ్‌లో ఎన్నో రకాల ప్రొడక్ట్స్‌ను తమ సంస్థ తయారు చేసి ప్రశంసలు అందుకున్నామని నూతనంగా లాంచ్ చేసే ప్రొడక్ట్స్ ఎలాంటి కెమికల్స్ లేకుండా సహజ సిద్ధంగా తయారు చేయబడ్డాయని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అనేక రోగాలు దరిచేరుతున్న పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరమన్నారు. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ లేని ప్యూర్ న్యాచురల్ ప్రోడక్ట్స్ అని పేర్కొన్నారు. ఎముకల బలానికి ఇమ్యూనిటీ పవర్, ఎనర్జినిచ్చే శిలాజిత్, సంపూర్ణ ఆరోగ్యాన్నిచ్చే అశ్వగంధ అందుబాటులోకి తెచ్చామని వివరించారు. కార్యక్రమంలో సిపిఎం డబ్ల్యూ అధ్యక్షుడు డాక్టర్ హుస్సేన్, వై . వెంకట్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ డైరీ - 2026 ఆవిష్కరణ ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పెన్షనర్స్ డైరీ – 2026 ఘనంగా ఆవిష్కరించారు. అబిడ్స్ లోని బీసీసీఈ కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షుడు తులసి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా పెన్షనర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బి సుధాకర్, ఆర్థిక కార్యదర్శి రాజేంద్రబాబు, తెలంగాణ పెన్షన్స్ జేఏసీ చైర్మన్ కే లక్ష్మయ్య, మాజీ చైర్మన్ భరత్ రెడ్డి, మోహన్ నారాయణ, చీఫ్ ఇంజనీర్ కె కిషన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పెన్షనర్స్ పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వైఖరి, సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# కీసరగుట్టలో ఉప్పల ప్రత్యేక పూజ





హయత్ నగర్, మేజర్ న్యూస్: కీసరగుట్ట రామలింగేశ్వర స్వామిని బుధవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజ చేశారు. అంతకుముందు ఆలయ చైర్మన్ గా తటాకం వెంకటేష్ శర్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఉప్పల హాజరై శుభాకాంక్ష తెలిపారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ గుప్తా, రమేష్, నాగరాజు, హైదరాబాద్, కీసర ఆర్యవైశ్య సంఘం నాయకు తదితరు పాల్గొన్నారు.

# జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం వారి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను బుధవారం జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం జాతీయ చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, రాష్ట్ర కార్మికుల సంఘాల జెఎసి అధ్యక్షులు బి. అనంతయ్యల సమక్షంలో ఆవిష్కరించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ముద్దంగుల బాల్‌రాజ్, ఇబ్రాహీంపట్నం అధ్యక్షులు దండుగుల రాజు, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఉప్పరి కృష్ణయ్య, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## పేద పిల్లలకు కృష్ణ గోపాల్ సేవా సమితి వారిచే అల్పాహారం వితరణ





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనిత్య సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం కృష్ణ గోపాల్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిరుపద పిల్లల కు అల్పాహారం వితరణ చేశారు. సమాజంలో ఎంతో మంది పేదలు, అనాథలు ఉన్నారని వారందరి కోసం ప్రతి ఒక్కరు ఏదో విధంగా తగు సహాయ సహకారాలు అందించాల్సిన అవసం ఉందని అందులో భాగంగానే కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యం ఏదో విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కార్యదర్శి సచిన్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్తా, కోశాధికారి కుష్ అగర్వాల్, ఈసి సభ్యులు సిద్దార్ధ్ పాల్కం, సునిల్, సురేష్, సంజయ్ ధన్నావత్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు, వారి అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని వారి కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.

# సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి






మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : సీఎం ఆర్ ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని మల్కాజి గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మౌలాలి , ఈస్ట్ ఆనంద్ బాగ్, వెంకటాపురం డివిజన్ల కు చెందిన పలువురు పేదలు మెరుగైన వైద్య చికిత్స కోసం అవసరమైన ఆర్థిక సహాయాన్ని అంద జేయాలని కోరుతూ సీఎం ఆర్ ఎఫ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. వారి దరఖాస్తును పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి, సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మొత్తం రూ. 1,39,500/-, ఎల్ ఓసీ 3,70,000 మంజూరు చేశారు. ఆ మంజూరైన చెక్కులను, ఎల్ ఓసీ పత్రాలను బుధవారం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, తన కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇందులో లబ్ధిదారులైన మౌలాలి డివిజన్ కు చెందిన శివరామ్ గౌడ్ రూ. 49,500, గిరిజ రూ. 60,000, మౌలాలి డివిజన్ సీఎంఆర్ ఎఫ్ ఎల్ ఓసీ సరోజినీ రూ. 2,20,000, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ సీఎం ఆర్ఎఫ్ ఎల్ ఓసీ రాధిక రూ. 1,50,00 0, వెంకటాపురం డివిజన్ శంకరమ్మ రూ. 30, 000 మంజూరైనాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జేపీసీ వెంకన్న, అమీనుద్దీన్, అనిల్ కిషోర్ గౌడ్, గౌలీకర్ దినేష్, మండలి చిన్నయాదవ్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, నవాబ్, ఉష, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# బస్తీల అభివృద్ధే ప్రధాన లక్ష్యం

### కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ పరిధిలోని హరిజన బస్తీలో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్ నిర్మాణ పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి గారు. ఈ సందర్భంగా వంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... బస్తీల అభివృద్ధే తమ ధ్యేయమని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. రోడ్డు విస్తరణకు అడ్డంకిగా ఉన్న ర్యాంపులు, మెట్లు తొలగించేందుకు బస్తీవాసులను నచ్చజెప్పి సహకారం తీసుకోవాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను సూచించారు. అదేవిధంగా వాల్ టు వాల్ సిసి రోడ్డు నిర్మాణం చేపట్టి, పనుల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, రోడ్డు పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఏ.ఈ. సురేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, బస్తీ వాసులు కట్ట వెంకటేష్, విజయ్ కుమార్, తిరుమల రావు, దుర్గా ప్రసాద్, రవి, జగన్, బీజేపీ చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పొరెడ్డి రవీందర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు గూడూరు అవినాష్ రెడ్డి, అంజి, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శక్తి నిల్వపై విస్తృత శోధన..

### గీతం ఆతిథ్య ఉపన్యాసంలో వెల్లడించిన ఏఆర్ సీఐ శాస్త్రవేత్త డాక్టర్ బులుసు శారద




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: శక్తి నిల్వ పదార్థాలు, పరికరాలపై అధునాతన పరిశోధనలు కొనసా గుతున్నాయని, ఇది క్రమంగా బ్యాటరీలు, సూపర్-కెపాసిటర్లలో ఆవిష్కరణలకు దారితీస్తాయని భారత ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక విభాగంలోని స్వయం ప్రతిపత్తి కలిగిన- పౌడర్ మెటలర్జీ నూతన పదార్థాల కోసం అంతర్జాతీయ అధునాతన పరిశోధనా కేంద్రం (ఏఆర్ సీఐ) శాస్త్రవేత్త డాక్టర్ బులుసు వి. శారద తెలిపారు. అధునాతన పదార్థాలు, బ్యాటరీల కేంద్రం (సీఏఎంబీ) విభాగాధిపతి అయిన ఆమె గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లో 'బ్యాటరీలపై అధునాతన పరిశోధనలు, ఆవిష్కరణలు' అనే అంశంపై బుధవారం ఆతిథ్య ఉపన్యాసం చేశారు. 'సైద్ధాంతిక పరిశోధనను సాంకేతికతగా మార్చడం, దానిని భారతీయ పరిశ్రమలకు బదిలీ చేయడం' కార్యక్రమం కింద నిర్వహించిన ఈ ఉపన్యాసంలో, లిథియం-అయాన్, సోడియం-అయాన్, లిథియం-సల్ఫర్ బ్యాటరీలు, సూపర్-కెపాసిటర్లలోని వర్తమాన పురోగతుల గురించి డాక్టర్ శారద వివరించారు. నానో-నిర్మిత పదార్థాలు, అధునాతన తయారీ పద్ధతులతో పాటు, శక్తి సాంద్రత, భద్రత, సైక్లింగ్ స్థిరత్వం, అయాన్ రవాణా, తక్కువ ఖర్చులోని కీలక సవాళ్లు, ఆవిష్కరణల గురించి ఆమె చర్చించారు. అత్యంత ఖర్చుతో కూడుకున్నదైన కోబాల్ట్ రహిత కాథోడ్లు, సోడియం-అయాన్ బ్యాటరీలు, లిథియం-సల్ఫర్ వ్యవస్థలు, పౌచ్ సెల్ తయారీ వంటి బ్యాటరీ పదార్థాలలో ఏఆర్ సీఐలో కొనసాగుతున్న దేశీయ పరిశోధన కార్యక్రమాలను డాక్టర్ శారద వివరించారు. వాటి పారిశ్రామిక ఔచిత్యాన్ని, సాంకేతిక సంసిద్ధత స్థాయిలను నొక్కి చెప్పారు. ముఖ్యంగా ఈ ఉపన్యాసం, అధ్యాపకులకు స్థిరమైన శక్తి నిల్వ సాంకేతికతలపై విలువైన అంతర్దృష్టులను అందించింది. భౌతిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ టి. విశ్వంతో కలిసి గీతం విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ బీ.వీ.ఆర్. టాటా గౌరవ అతిథిని సత్కరించారు. ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పీ.ఎం. స్వరూప్ రాజు సమన్వయం చేశారు. పలువురు భౌతిక, రసాయన, గణిత శాస్త్ర అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మెరుగైన ఆరోగ్యానికి మరో అడుగు

### కిమ్స్ హాస్పిటల్స్ కొండాపూర్ లో అడల్ట్ వ్యాక్సిన్ క్లినిక్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నూతన సంవత్సరంలో ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరూ దృష్టి పెట్టాలన్నారు కిమ్స్ హాస్పిటల్స్ కొండాపూర్ రీజినల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సుధీర్ విన్నమాల, కిమ్స్ కొండాపూర్ లో కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ రవి కుమార్ అలూరి మరియు నెఫ్రాలజీ విభాగాధిపతి డాక్టర్ శ్యామ్ సుందర్ రావుతో కలిసి అడల్ట్ వ్యాక్సిన్ క్లినిక్ ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనుషులు ఎక్కువ కాలం జీవిస్తున్న నేపథ్యంలో, వృద్ధాప్యంలో ఆరోగ్య పరిరక్షణ మరింత ముఖ్యంగా మారింది. 2030 నాటికి భారత జనాభాలో సుమారు పావు వంతు మంది 50 ఏళ్లు దాటుతారని అంచనా. ఈ పరిస్థితుల్లో తీవ్రమైన వ్యాధులను నివారించేందుకు టీకాలు అత్యంత అవసరం. ఈ దిశగా కిమ్స్ హాస్పిటల్, కొండాపూర్‌లో అడల్ట్ వ్యాక్సిన్ క్లినికల్ ప్రారభించామన్నారు. ఇన్ఫెక్షియస్ డిసీజెస్ నిపుణుడు డాక్టర్ రవి తేజ కె అవగాహన కల్పించి మాట్లాడారు. ఫ్లూ, న్యూమోనియా, షింగిల్స్, హెపటైటిస్-బి వంటి సాధారణమైనప్పటికీ ప్రమాదకరమైన వ్యాధులను సరైన సమయంలో టీకాలు వేయించుకోవడం ద్వారా నివారించవచ్చు. అలాగే టైఫాయిడ్, చికెన్‌పాక్స్, టెటానస్, మీజిల్స్, మంప్స్, హెపటైటిస్-ఎ, హెచ్ పి వి టీకాల ద్వారా రక్షణ పొందవచ్చు. ప్రతి ఒక్కరూ ఈ టీకాలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారానికి మూలం మాలలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అధికారానికి మూలమైన మాలలను అన్ని రంగాల్లో అణిచివేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడని నేషనల్ అంబేద్కర్ సేన జాతీయ అధ్యక్షుడు మన్నె శ్రీధరరావు ఆవేదన చెందారు. ఈ మేరకు బుధవారం మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు తాలూకా రాజేష్ లతో కలిసి హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో జాతీయ అధ్యక్షుడు మాట్లాడారు. 15 రోజుల్లో రోస్టర్ పాయింట్లను 16 కుదించి మాలలకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపి కనుసన్నల్లో నడుస్తున్నాడని అన్నారు. గతంలో మాలల ఎదుగుదలను ఓర్వలేక సమైక్యరాష్ట్రంలో చంద్రబాబు వర్గీకరణ చేసిన విషయం గుర్తించాలన్నారు. ఆయన శిష్యుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి అదే బాటలో నడుస్తూ మాలలకు ద్రోహం చేస్తున్నాడని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో మాలలు విద్యా, ఉద్యోగ, రాజకీయాలలో అవకాశాలు కోల్పోతున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంఆర్పిఎస్ నేత మందకృష్ణ మైకంలో పడి మాలలకు ద్రోహం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాలల పట్ల తమ వైఖరిని మార్చుకోకుంటే ఆమరణ నిరాహార దీక్షకు సైతం సిద్ధపడతామని హెచ్చరించారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ, కౌన్సిలర్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాల నేతలు గిరిజా శంకర్, కమల్ కుమార్, స్వప్న ,సయ్యద్ అస్లాం, వినయ్ కుమార్, సుజాత ,ఎంఏ జమీన్ తదితరులు పాల్గొన్నారు

# రూ 33 లక్షలతో రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నేరేడ్‌మెట్ డివిజన్ యాప్రాల్ స్వర్ణ ఆంధ్ర ఫేజ్2 కాల నీలో కార్పొరేటర్ నిధులు రూ. 33 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్ట బోయే రోడ్ల నిర్మాణ పనులకు బుధవారం స్థానిక కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జీహెచ్ఎంసీ పునర్విభజనలో భాగంగా నేరేడ్‌మెట్ డివిజన్ నుండి యాప్రా ల్ డివిజన్ వేరైనప్పటికి, కాలనీవాసులకు ఇచ్చిన మాటకు కట్టుబడి, కార్పొరేటర్ బడ్జె ట్ నుంచి ఈ పనులకు నిధులు కేటాయించ డం జరిగిందన్నారు. తమ కాలనీలో రోడ్ల పనులు ప్రారంభం కావడంతో కాలనీ సభ్యు లు కార్పొరేటర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీ య మండలి సభ్యురాలు గీతామూర్తి, సీని యర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఆదిత్య, సత్యనారాయ ణ, సుధాకర్, శర్మ, పరస్ జైన్, బాస్కర్ గౌడ్, వెంకటేష్, శ్యామ్, దినేష్, పరమేష్, కృష్ణ మో హన్, అకారం సాయి, కాలనీ ఉపాధ్యక్షుడు సత్యం, రమేష్ చంద్ర, వడ్డికాసుల గోరిప తి, మహిళా నాయకురాలు సుదర్శిని, ప్రసన్న, ధనలక్ష్మి, మల్లిక, పంకజం, కృష్ణకుమారి, కాలనీ సభ్యులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మిద్దెల గౌతమ్ రెడ్డి




సోమాజిగూడ/మేజర్ న్యూస్: విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు ప్రదర్శించిన మిద్దెల గౌతమ్ రెడ్డి ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈనెల 3, 4, 5 తేదీల్లో శంషాబాద్‌లో జరిగిన నలభై నాలుగవ ఏబీవీపీ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ సమక్షంలో ఈ ఎంపిక జరిగింది.
ఈ సందర్భంగా గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై పనిచేసే అవకాశం కల్పించిన రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో విద్యార్థుల హితార్థం పలు కార్యక్రమాలు నిర్వహించి గుర్తింపు పొందినట్లు పేర్కొన్నారు. తన పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రానున్న రోజుల్లో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నూతన సంవత్సరాన్ని పురస్క రించుకొని కూకట్ పల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ తిమ్మ ప్పను కూకట్ పల్లి జర్నలి స్టులు నాగరాజ్ యాదవ్, మహేందర్ నాయక్, శ్రావణ్‌లు మర్యాద పూర్వకంగా శాలువ తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ట్రాఫిక్ నియంత్రణలో ఆయన అందిస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి పరిధిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సిఐ తిమ్మప్ప తీసుకుంటున్న చర్యలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ, క్రమశిక్షణతో ట్రాఫిక్ నిర్వహణ చేపడుతున్నారని తెలిపారు. అనంతరం సిఐ తిమ్మప్ప మాట్లాడుతూ ప్రజల సహకారంతో ట్రాఫిక్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తామని అన్నారు.

## క్రూజ్ ప్రయాణం పేరుతో కుచ్చుటోపీ పెడుతున్నవారిపట్ల నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: విలాసవంతమైన క్రూజ్ షిప్‌లో షికారు చేయాలనుకున్న వారు కాస్త అప్రమత్తంగా ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యంగా సైబర్ నేరగాళ్ళ వ లలో చిక్కిపోయి, నిండా మోస పోవల్సి వస్తోందని హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ హెచ్చరించారు. క్రూజ్ షిప్ షికారు పేరిట సైబర్ నేరగాళ్ళ మోసాలకు పాల్పడుతున్నారని,ఓ నగరవాసి సైబర్ నేరగాళ్ళ బారినపడి వారి మాయ మాటలకు లొంగిపోయి,కొచ్చి,లక్ష ద్వీప్,ముంబాయి నగరాలమీదుగా సాగే క్రూజ్ ప్రయాణం కోసం ఆన్‌లైన్‌లో వెతికిన బాధిత ప్రయాణికుడు ఏకంగా రూ.2,42,488లను పోగొట్టుకున్నాడని ఆయన చెపారు. హైదరాబాద్ నగరం కాచిగూడకుచెందిన ఓ వ్యక్తి డిసెంబర్,26,2025న క్రూజ్ ప్యాకెజీలకోసం గూగుల్‌లో శోధించాడని, అక్కడ కనిపించిన ఓ వెబ్‌సైట్‌లను నిజమనుకుని, వాటిని నమ్మి నలుగురు సభ్యుల ప్రయాణానికి బుకింగ్ చేసుకున్నారని, అందుకుగాను మొదట వారు రూ.23,680లు అడ్వాన్స్‌గా చెల్లించారని ఆయన చెప్పారు. బాధితుడు ఒకేసారి డబ్బులు పంపకపోవడంతో, విడతల వారిగా పంపాలని సైబర్ కేటుగాళ్లు సూచించారని, ఆ తర్వాత అసలు మోసం మొదలు అయిందని, లక్ష ద్వీప్ వెళ్ళాలంటే ప్రత్యేక పర్మిట్ లెటర్లు కావాలని, పిల్లలకు అదనపు ఛార్జీలు ఉంటాయని, నమ్మించి, మరికొంత డబ్బులను లాక్కొన్నారని,చెల్లింపుల సమయంలో సాంకేతిక సమస్యలు వస్తున్నాయని, చెక్ ఆవుట్ సమయంలో డబ్బులు రీఫండ్ అవుతుందని, మాయమాటలు చెప్పి బాధితుడితో పలు దఫాలుగా డబ్బులు కట్టించుకుని,వారిని సైబర్ కేటుగాళ్లు నిండా మోసగిస్తున్నారని ఆయన చెప్పారు. చివరకు పేమెంట్ ఫెయిల్ అయ్యిందంటూ బుకింగ్‌ను రద్దు చేశారని, రద్దయిన టికెట్ల డబ్బు మొత్తం వెనక్కి రావాలంటే క్యాన్సిలేషన్ ఛార్జీలకింద మరో రూ.48,500లు కట్టాలని సైబర్ నేరగాళ్లు డిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు. వాట్సాప్‌లో కార్డెలియా క్రూజ్ కస్టమర్ కేర్ ప్రతినిధులమని చెప్పుకుంటూ నమ్మించి, మొత్తం రూ.2,42,488 లు కాజేశారని, చివరికి బాధితులు తాము సైబర్ కేటుగాళ్ళ చేతిలో మోసపోయామంటూ సైబర్ పోలీసులను ఆశ్రయిస్తున్నారని ఆయన చెప్పారు.

ప్రజా ప్రయోజనార్థం సైబర్ పోలీసుల సూచనలుః

అధికారిక వెబ్‌సైట్లే ప్రామాణికం,క్రూజ్ ప్యాకెజీలను ఏల్లప్పుడు ఆయా సంస్థల అధికారిక వెబ్‌సైట్లు లేదా గుర్తింపు పొందిన ట్రావెల్ ఏజెంట్లద్వారా మాత్రమే బుక్ చేయాలని నగర పోలీస్ కమీషనర్ విజ్ఞప్తి చేశారు. గూగుల్ సెర్చ్‌తో జాగ్రత్తగా ఉండాలని సెర్చ్ రిజల్ట్,ఆన్‌లైన్ ప్రకటనల్లో కనిపించే వెబ్‌సైట్లద్వారా విడతల వారిగా డబ్బు అడిగితే అనుమానించాలన్నారు. అదనపు ఛార్జీలు వద్దని,బుకింగ్ కన్ఫర్మేషన్‌లో స్పష్టంగా పేర్కొంటే తప్ప,పర్మిట్‌లు,పిల్లల ఛార్జీలు యాడ్ ఆన్స్ పేరుతో డబ్బు చెల్లించవద్దన్నారు. రీఫండ్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, సాంకేతిక సమస్యలని చెప్పి,రీ ఫండ్ ఇస్తామని, మళ్ళి మళ్ళి డబ్బులు అడిగితే అది ఖచ్చితంగా మోసమేనని,నిజమైన కంపెనీలు రీ ఫండ్ ఇవ్వడానికి ముందస్తుగా క్యాన్సిలేషన్ ఛార్జీలు వసూలు చేయవన్నారు. వాట్సాప్ కమ్యూనికేషన్ వాట్సాప్‌ద్వారా వచ్చే కస్టమర్ కేర్ కాల్స్, మెసేజ్‌లను నమ్మవద్దని, వెబ్‌సైట్‌లోని సెంటర్లను మాత్రమే సంప్రదించాలన్నారు. ఏవరైనా సైబర్ మోసానికి గురిఅయితే వెంటనే 1930 హెల్ప్ లైన్‌కు కాల్ చేయాలని, లేదా సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేయాలని అత్యవసరమైతే 8712665171అనే నెంబర్‌కు వాట్సాప్ లేదా కాల్ చేయవచ్చని నగర పోలీస్ కమీషనర్ వి.సి. విజ్ఞప్తి చేశారు.

## హోరిజన్ ఎక్స్‌పీరియన్షియల్ వరల్డ్ స్కూల్ ఫిన్లాండ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్‌తో భాగస్వామ్యం

హైదరాబాద్,మేజర్ న్యూస్ : భారతీయ విద్యా రంగంలో విప్లవాత్మక అధ్యాయాన్ని సూచిస్తూ, హోరిజన్ ఎక్స్‌పీరియన్షియల్ వరల్డ్ స్కూల్ హైదరాబాద్ లోని కొల్లూరులో సౌత్ ఇండియాలో మొదటి ఫిన్లాండ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ స్కూల్‌ను అధికారికంగా ప్రారంభించింది. క్లబ్‌లో జరిగిన ఈ భవ్యమైన కార్యక్రమంలో, ప్రపంచవ్యాప్తంగా నంబర్ 1 స్థానంలో ఉన్న ఫిన్నిష్ పెడగాజికల్ మోడల్‌ను తెలంగాణ హృదయ భాగంలోకి తీసుకురావాలనే దృష్టిని ఆవిష్కరిం చారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమ నాయకులు, ఇన్నోవేటర్లు మరియు ఆరోగ్య నిపుణులు పాల్గొని, రోట్-బేస్డ్ లెర్నింగ్ నుండి ఎక్స్‌పీరియన్షియల్, చైల్డ్-సెంట్రిక్ ఎకోసిస్టమ్‌కు మార్పు అవసరమని నొక్కి చెప్పారు.ప్రధాన అతిథులు స్కూల్స్‌లో ఇన్నోవేషన్-ఫస్ట్ మైండ్‌సెట్ అవసరాన్ని ఒత్తిడి చేశారు.శ్రీనివాస రావు ఎం (సీరియల్ ఎంటర్‌ప్రెన్యూర్ ? మాజీ సీఈఓ, టీ-హబ్): భారతదేశంలో అతిపెద్ద స్టార్టప్ ఇన్‌క్యుబేటర్‌ను నడిపిన తన అనుభవం నుండి ఆయన ఇలా అన్నారు, ఇన్నోవేషన్‌ను ఒకే కాలేజీ కోర్సులో నేర్పలేం; అది ప్రైమరీ స్కూల్ నుండే పిల్లవాడు పీల్చే వాతావరణం కావాలి. కేవలం స్కూల్ మాత్రమే కాదు ఇది తర్వాతి తరం గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్ల కోసం ఇన్‌క్యుబేటర్. డా. జోహన్ స్టోర్‌గార్డ్ (సీఈఓ, - ఫిన్లాండ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్): గ్లోబల్ భాగస్వామిని ప్రాతినిధ్యం వహిస్తూ ఆయన ఫిన్నిష్ ముఖ్య విలువలను హైలైట్ చేశారు: ఫిన్లాండ్‌లో మేము కేవలం సబ్జెక్టులు మాత్రమే నేర్పము; పిల్లలకు ఎలా నేర్చుకోవాలో నేర్పిస్తాం. తో మా భాగస్వామ్యం హైదరాబాద్‌లోని ప్రతి విద్యార్థికి హై-ట్రస్ట్, లో-స్ట్రెస్ వాతావరణంలో ఆనందం మరియు క్యూరియాసిటీ అకడమిక్ ఎక్సలెన్స్‌ను నడిపించేలా చేస్తుంది.గెస్ట్స్ ఆఫ్ ఆనర్ డిజైన్, గ్లోబల్ స్టాండర్డ్స్ మరియు ఆరోగ్య సమైక్యతను మరింత చర్చించారు: దివాకర్ చింతల (ఫౌండర్, స్టూడియో చింతల): దార్శనిక ఆర్కిటెక్ట్‌గా ఆయన లెర్నింగ్ ఎన్విరాన్‌మెంట్ ప్రాముఖ్యతను గుర్తు చేశారు: స్కూల్ ఆర్కిటెక్చర్ దాని మూడవ టీచర్. మేము ఈ క్యాంపస్‌ను సింప్లిసిటీ ఫంక్షనాలిటీతో కలిపి డిజైన్ చేశాం,




ప్రతి కారిడార్ మరియు క్లాస్‌రూమ్‌లో క్యూరియాసిటీ మరియు ప్రాబ్లమ్-సాల్వింగ్‌ను రేకెత్తిస్తుంది. రైతా మోచెర్ల (వైస్ ప్రెసిడెంట్, పాంగేయా ట్రేడ్): గ్లోబల్ కంపిటెన్స్‌పై దృష్టి పెట్టి ఆమె ఇలా అన్నారు, గ్లోబల్ మార్కెట్‌లో విజయం సాధించాలంటే, పిల్లలకు బార్డర్లను దాటిన విద్య అవసరం. ఈ ఫిన్నిష్ భాగస్వామ్యం భారతదేశంలో క్వాలిటీ స్కూలింగ్‌కు కొత్త ఇంటర్నేషనల్ బెంచ్‌మార్క్‌ను సెట్ చేస్తుంది. డా. లావణ్య (పీడియాట్రిషియన్): విద్యార్థుల సంక్షేమంపై హైలైట్ చేస్తూ ఆమె జోడించారు, డాక్టర్‌గా, యువ మనస్సులపై అకడమిక్ స్ట్రెస్ ప్రభావాన్ని చూస్తున్నాను. ఫిన్నిష్ మోడల్‌లో మెంటల్ హెల్త్ మరియు ఫిజికల్ యాక్టివిటీపై ఫోకస్ మన విద్యా వ్యవస్థకు అత్యవసరమైన ప్రివెంటివ్ మెడిసిన్.

కొల్లూరు, హైదరాబాద్‌కు కొత్త యుగం:

కొల్లూరు క్యాంపస్ 2026-27 అకడమిక్ సెషన్ కోసం తెరుచుకోనుంది, భారతీయ సాంస్కృతిక విలువలను ఫిన్నిష్ ఎక్స్‌పీరియన్షియల్ టెక్నిక్స్‌తో మిళితం చేసిన కరికులమ్‌ను అందిస్తుంది. అడ్వాన్స్‌డ్ టెక్ ల్యాబ్స్ మరియు స్పెషలైజ్డ్ స్పోర్టింగ్ జోన్స్ వంటి వరల్డ్-క్లాస్ సౌకర్యాలతో, స్కూల్ తల్లిదండ్రులను విద్యా భవిష్యత్తును స్వయంగా చూడమని ఆహ్వానిస్తుంది.

## ఆర్టీసీ బస్సులో గోల్డ్ చోరీ

హయత్ నగర్, మేజర్ న్యూస్:

ఆర్టీసీ బస్సులో వెళ్తున్న మహిళ చేతిలో ఉన్న బ్యాగు నుంచి గోల్డ్ చోరీ జరిగిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ విద్య నగర్ కాలనీకి చెందిన రమణమ్మ అనే మహిళ హైదరాబాదులో ఉంటున్న తన కొడుకు వద్దని వచ్చింది. స్వగ్రామానికి వెళ్లేటప్పుడు ఇంటి నుంచి 7 కిలోల బంగారం, కొంత విడి బంగారంతో కూడిన బ్యాగు తన వెంట తీసుకొని మంగళవారం సాయంత్రం ఎల్బీనగర్ వద్ద చౌటుప్పల్ వెళ్లే బస్సులో ఎక్కింది. మార్గ మధ్యలో హయత్ నగర్ బస్టాండ్ దాటిన తర్వాత తన హ్యాండ్ బ్యాగ్ జిప్ తీసి ఉండనాన్ని గమనించి, చెక్ చేసుకోగా బంగారం చోరీకి గురైనట్లు గుర్తించింది. వెంటనే హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## యువకుడి సూసైడ్








హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రేమించిన యువతీ ఆత్మహత్య చేసుకోవడంతో బాలిక మరణం తట్టుకోలేక యువకుడు సూసైడ్ చేసుకున్న ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లి విలేజ్ లో జరిగింది. యాచారం మండలం మేడిపల్లికి చెందిన మహేష్ ఆటో డ్రైవర్గా పనిచేస్తున్నాడు. సమీప బంధువైన ఓ బాలికతో కొన్ని రోజుగా ప్రేమలో ఉన్నారు. కాగా, సదరు బాలిక మంగళవారం ఆత్మహత్యకు పాల్పడడంతో మహేష్ డిప్రెషన్ లోకి వెళ్ళాడు. ఇదే బాధలో బ్రాహ్మణపల్లి విలేజ్ సమీపంలో బుధవారం పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి యాదయ్య ఫిర్యాదు మేరకు పోలీసు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## అసాధారణ పండితులు రఘునాథశర్మ




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సంస్కృతాంధ్ర భాషా, సాహిత్యాల రంగంలో ప్రాచార్య శలాక రఘునాథ శర్మ అసాధారణ పాండిత్యాన్ని సముపార్జించారని తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు.బుధవారం పరిషత్తులో జరిగిన కార్యక్రమంలో మహా మహోపాధ్యాయ, రాష్ట్రపతి పురస్కార స్వీకర్త శలాక రఘునాథ శర్మ పరిణత వాణి ప్రసంగం చేశారు.ఈ సందర్భంగా ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ సుమారు 41 సంవత్సరాల పాటు తెలుగు ఆచార్యుడిగా సేవలు అందించడమే కాకుండా సంస్కృత,తెలుగు మహాభారతాలపై ప్రత్యేక కృషి చేసిన శలాక కొన్ని వేల ప్రసంగాలు, ప్రవచనాలు చేసి తెలుగు సంస్కృతి రంగానికి నిరుపమాన సేవలందించారని వివరించారు.రఘునాథశర్మ 1978లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ స్వీకరించానని తెలిపారు.సంస్కృతాంధ్ర వ్యాకరణాలు, ఛందో అలంకార, కావ్య, నాటక వాంగ్మయ క్షేత్రంలో తన కృషి కొనసాగిందని, ఇప్పటివరకు సుమారు 16 వేల పుటల సాహిత్య సృష్టి చేశానని వివరించారు.అవిభక్త ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఉత్తమ అధ్యాపక పురస్కారం, అజోవిభో ప్రతిభా మూర్తి పురస్కారం, మహామహోపాధ్యాయ, తెలుగు ప్రాచీన సాహిత్య కృషికి గాను రాష్ట్రపతి పురస్కారం వంటి అనేక గౌరవాలు లభించడం తనకు సంతృప్తినిచ్చిందని వివరించారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య స్వాగతో పన్యాసం చేశారు. పరిషత్తు కార్యక్రమ సమన్వయకర్త రింగు రామ్మూర్తి, పరిషత్తు ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఏ సిల్మా నాయక్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణలో తన ఉనికిని విస్తరించడంలో భాగంగా హైదరాబాదులో ఐదవ స్టోర్‌ను ప్రారంభించిన జైపూర్



హైదరాబాద్,మేజర్ న్యూస్ : జైపూర్, ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్‌కు చెందిన హస్తకళల ఆధారిత లైఫ్‌స్టైల్ బ్రాండ్, హైదరాబాదులో తన ఐదవ స్టోర్‌ను ప్రారంభించింది. ఈ విస్తరణతో దక్షిణ భారతదేశంలో బ్రాండ్ రిటైల్ వ్యూహంలో హైదరాబాద్‌కు ఉన్న పెరుగుతున్న ప్రాముఖ్యత మరింత స్పష్టమైంది. కొత్త స్టోర్ నగరంలోని కూకట్‌పల్లిలో ఉన్న లేక్‌షోర్ గేట్‌వే మాల్‌లో ఉంది. ఈ ప్రారంభోత్సవం గురించి వ్యాఖ్యానిస్తూ, మిస్టర్. మను గుప్తా, వైస్ ప్రెసిడెంట్ మరియు బ్రాండ్ హెడ్, జైపూర్ ఇలా అన్నారు,"ప్రతి జైపూర్ స్టోర్ ఒక సాధారణ రిటైల్ స్థలం మాత్రమే కాదు; అది భారతదేశ క్రాఫ్ట్ వారసత్వానికి ఒక సజీవ ప్రతిబింబం. హైదరాబాద్ యొక్క సమృద్ధిగా విరాజిల్లే సాంస్కృతిక వాతావరణం, మన కళాకారుల కథలు, నైపుణ్యాలు మరియు సంప్రదాయాలను స్థానిక ప్రేక్షకులతో అనుసంధానించడానికి అపూర్వమైన అవకాశాన్ని అందిస్తోంది. ఈ ఐదవ దుకాణం ద్వారా, మా జాగ్రత్తగా క్యూరేట్ చేసిన సేకరణలను వినియోగదారులకు మరింత చేరువ చేయడమే కాకుండా, ప్రతి సృష్టి వెనుక ఉన్న క్రాఫ్ట్ కమ్యూనిటీలకు మద్దతు ఇవ్వడం మరియు వారి వారసత్వాన్ని సుస్థిరంగా కొనసాగించడం పట్ల మా నిబద్ధతను మరింత బలోపేతం చేస్తున్నాము. ఈ ప్రారంభంతో, చేతితో తయారు చేసిన మరియు సాంస్కృతికంగా పాతుకుపోయిన ఉత్పత్తులపై పెరుగుతున్న స్థిరమైన డిమాండ్‌కు స్పందిస్తూ, హైదరాబాదులో జైపూర్ తన రిటైల్ ఉనికిని మరింత బలోపేతం చేస్తోంది. ఫ్యాషన్, ఆభరణాలు మరియు గృహ విభాగాల్లో ఆలోచనాత్మకంగా క్యూరేట్ చేసిన భారతీయ హస్తకళను కోరుకునే వినియోగదారుల కోసం, ఈ కొత్త స్టోర్ మరో ముఖ్యమైన గమ్యంగా నిలుస్తుంది.

## బీసీ సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరకాల మనోజ్ కుమార్ గౌడ్ రూపొందించిన నూతన క్యాలెండర్ ను జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, శాసన మండలి మాజీ స్పీకర్ మధుసూదన చారి ఆవిష్కరించారు. బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం జాతీయ కోఆర్డినేటర్ ర్యాగ అరుణ్, ఇతర బీసీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చదువురాని అమ్మలకు 'అక్షరమాల' ఉల్లాస్

## నవ భారత్ సాక్షరత్ కార్యక్రమంలో భాగంగా మహిళా సమాఖ్యల ప్రతినిధులకు శిక్షణ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : చదువురాని మహిళలకు అక్షరజ్ఞానం అందించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉల్లాస్ నవ భారత్ సాక్షరత్ కార్యక్రమంలో భాగంగా మహిళా సమాఖ్యల ప్రతినిధులు, రిసోర్స్ పర్సన్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని మూసాపేట సర్కిల్ పరిధిలోని సీతారామ కళ్యాణ మండపంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి జోన్‌కు చెందిన సర్కిళ్ల వారిగా ఉన్న మహిళా సమాఖ్యల ప్రతినిధులు, రిసోర్స్ పర్సన్లకు ఓరుగల్లు మహా సమాఖ్య నుంచి వచ్చిన రిసోర్స్ పర్సన్లు అవగాహన కల్పించారు. మహిళా సమాఖ్యల ద్వారానే చదువురాని మహిళలను గుర్తించి, వారికి చదువు నేర్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

ప్రభుత్వం ఈ సాక్షరత కార్యక్రమాన్ని కొత్త తరహా విధానంలో అమలు చేస్తూ, మహిళా సమాఖ్యలను ప్రతినిధులుగా, వాలంటీర్లుగా నియమించి ప్రయోగాత్మకంగా ముందుకు తీసుకెళ్తోంది. ఇందులో భాగంగా 'అమ్మకు అక్షరమాల' అనే పుస్తకాలను ప్రత్యేకంగా ముద్రించి, ముందుగా మహిళా సమాఖ్యల ప్రతినిధులకు శిక్షణ ఇస్తున్నారు. చదువు ప్రాముఖ్యత, సమాజంలో విద్య అవసరాన్ని వివరిస్తూ ప్రతి ఒక్కరినీ చదువు వైపు ప్రోత్సహించడమే ఈ పథకం లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.

ఎలా పనిచేస్తారంటే 'అమ్మకు అక్షరమాల'పై శిక్షణ పొందిన ఏరియా లెవల్ ఫెడరేషన్ సభ్యులు, మహిళా సమాఖ్యల రిసోర్స్ పర్సన్లు తమ పరిధిలోని గ్రూపుల్లో చదువురాని మహిళలను ముందుగా గుర్తిస్తారు. వారిని ఈ అక్షరమాల కార్యక్రమంలో చేర్పించి, మార్చి నెల వరకు నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తారు.

ఈ శిక్షణలో తెలుగు అక్షరాలు, అక్షరమాల, ఒత్తులు, గుణింతాలు, చిన్న చిన్న పదాలు, లెక్కలు, చదవడం, రాయడం, సంతకం చేయడం, చుట్టుపక్కల దుకాణాల పేర్లు చదివే స్థాయికి తీసుకెళ్లేలా శిక్షణ ఇస్తారు. 15 సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళ ఈ అక్షరమాల కార్యక్రమానికి అర్హులని అధికారులు తెలిపారు.

శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు

90 రోజుల పాటు అక్షరమాల కార్యక్రమంలో శిక్షణ పొందిన మహిళలకు పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రభుత్వం సర్టిఫికెట్లు అందజేస్తుంది. ఈ సర్టిఫికెట్ ఆధారంగా ఓపెన్ 10వ తరగతి, ఓపెన్ డిగ్రీ చదవడానికి కూడా అవకాశం ఉంటుందని తెలిపారు. 16 రకాల పాఠాలు చదువురాని మహిళల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకం పేరు 'అక్షర వికాసం'. ఈ పుస్తకంలో మొత్తం 16 పాఠాలు ఉంటాయి.

'మనం చదవగలంఆదాయం పెంచుకుందాం', 'ఒకరికి ఒకరు తోడైతే అదే సంఘం', 'ఇంటింటా చెట్టుఊరంతా పచ్చదనం', 'అమ్మకు బ్యాంక్ ఖాతా తప్పనిసరి', 'చట్టాన్ని తెలుసుకుందాంభద్రంగా బతుకుదాం', 'ఫోన్ లేకుంటే ఈ రోజుల్లో ఇబ్బందే', 'ఎన్నికల్లో ఓటా..? నోటా..? నిర్ణయం మీదే', 'నైపుణ్యాలను పెంచుకోఅభివృద్ధిని సాధించు', 'దేశాన్ని ప్రేమిద్దాంజాతి ఘనతను చాటుదాం', 'జాగ్రత్తలు తీసుకుందాంవిపత్తులను ఎదుర్కొందాం', 'తెలంగాణ భళారే' వంటి అంశాలతో ఈ పాఠాలు రూపొందించారు.పాల్గొన్న వారుఈ కార్యక్రమంలో మూసాపేట ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉమా, సీవోలు కె. మురళి, ఎన్. కిషోర్ కుమార్, జి. ఇందిర, ఎన్. మధు, మూసాపేట పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాధిక, ఓబీ సభ్యులు, రిసోర్స్ పర్సన్లు జి. కవిత, ఎస్కే కౌసర్ జహ, ఏ. స్వరూప, ఎం.డి. నజీమా, ఇందిర, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రుల జలదోపిడిని అడ్డుకోవాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బనకచర్లను నల్లమల సాగరుగా పేరు మార్చి జల దోపిడీకి సిద్ధమవుతున్న ఆంధ్ర ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రభుత్వం దీటుగా ఎదుర్కోవాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ నేతలు గుజ్జ కృష్ణ , నాగుల శ్రీనివాస్, నందగోపాల్, వేముల రామకృష్ణ లతో కలిసి ఎర్ర సత్యనారాయణ మాట్లాడారు. ఈనెల రెండున కేంద్రం రెండు తెలుగు రాష్ట్రాల జల సమస్యల పరిష్కారానికి సెంట్రల్ కమిటీని ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రస్తుతం బిజెపి, ఏపీ ప్రభుత్వం కలిసి ఉన్నందున కేంద్రం వేసే కమిటీతో తెలంగాణకు న్యాయం జరగదని చెప్పారు. ఆంధ్రుల జల దోపిడీపై స్టే తెచ్చి తెలంగాణను రక్షించుకోవాలని అన్నారు. సమైక్య రాష్ట్రంలో శ్రీశైలం ప్రాజెక్టు నుండి 700 టీఎంసీలు ఆంధ్రకు పోతే, ప్రస్తుతం 1200 టిఎంసిలు తెలంగాణ రాష్ట్రం వదులుకోవాల్సి వస్తుందని తెలిపారు. పోలవరానికి జాతీయ హోదాను ప్రకటిస్తే, తెలంగాణలోని ప్రాణహిత చేవెళ్ల కు కూడా కేంద్రం జాతీయ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిజెపి, టిడిపి వేరు కాదని అన్నారు. ఈ నెల 16న సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జల నిపుణులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వ వైఖరి పై తమ నిరసనను వ్యక్తం చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రాజెక్టులకు కూడా కేంద్రం జాతీయ హోదా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీసీ నేతలు బోయ గోపి, సతీష్ కుమార్, సాగర్, శివమ్మ, ఉదయనేత పాల్గొన్నారు.

### బీసీ ఉద్యోగుల క్యాలండర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల లో పనిచేస్తున్న బిసి ఉద్యోగులు ఐక్యమైనప్పుడే ఉద్యోగుల హక్కులు నెరవేరుతాయని బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. బుధవారం బీసీ ఉద్యోగుల సంఘం 2026 నూతన సంవత్సర క్యాలండర్ ను తన నివాసంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఆవిష్కరించారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, బిసి ఉద్యోగుల సంఘంకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు బీసీ ఉద్యోగులు కేవలం వారి ప్రయోజనాలకే పరిమితం కాకుండా సామాజిక చైతన్యం కోసం కూడా పని చేయాలని అన్నారు . అనంతరం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ ఉద్యోగులందరూ ఏకమై బీసీ రిజర్వేషన్ కోసం పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి రమాదేవి , అసోసియేట్ ప్రెసిడెంట్స్ వారాల శ్రీనివాస్ , రామరాజు, ట్రెజరర్ శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ రాసూరి జ్ఞానేశ్వర్ , ఉద్యోగ సంఘ నాయకులు జ్యోతి, మహేష్ ముదిరాజ్, కిరణ్ పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రజల సహకారం అవశ్యం

## - ఇళ్ళల్లోని చెత్తను రోడ్లపై పారవేయకండి
## - మల్కాజిగిరి డీసీ జకియా సుల్తానా

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రజల సహకారంతోనే పరిసరాల పరిశుభ్రత సాధ్యపడుతుందని మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా అన్నారు. ప్రతి ఒక్కరూ ఇళ్ళలోని చెత్తను నాలాలు, రోడ్లపైన, ఖాళీ స్థలాలలోనూ పారవేయకుండా స్వచ్ఛ ఆటో కార్మికులకు అందజేయాలని ఆమె సూచించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ - 2026 లో భాగంగా కొత్తగా ఏర్ప డిన 181 మీర్జాలగూడ (గౌతంనగర్) డివిజ న్ లో మంగళవారం ప్రత్యేక పారిశుధ్య కార్య క్రమం నిర్వహించారు. భవాని నగర్, గౌతమ్ నగర్ రైల్వే ట్రాక్ పరివాహక ప్రాంతంలో స్థాని కులు చెత్తా చెదారం పారవేయడం వల్ల రైల్వే గేట్ పడిన సమయంలో రోడ్డుపై నిలిచిన వారికి అసౌకర్యంగా కనిపించి, అపరిశుభ్రత తో పాటు దుర్వాసన వెలువడుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ఇటీవల స్థానికుల నుంచి తమకు వచ్చిన ఫిర్యాదు మేరకు మల్కాజిగిరి శానిటేషన్ అధికారులు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించా రు. రైల్వే గేటు పరివాహ ప్రాంతంలో చెత్తా చెదారాన్ని తొలగించారు. ఈ పనులను పర్యవేక్షించిన మల్కాజిగిరి సర్కిల్ డీసీ జకియా సుల్తానా మాట్లాడుతూ మల్కాజి గిరిలోని అనేక ప్రాంతాలలో రైల్వే ట్రాక్ లు ఉన్నాయని, రైల్వే పరివాహక ప్రాంతాలలో తమ ఇంటిలోని చెత్తను ఇక్కడ వేయటం వల్ల ప్రయాణికులకి అసౌకర్యంగా ఉందన్నా రు. ప్రతి ఒక్కరు తమ ఇంటిలోని చెత్తను స్వచ్ఛ ఆటో టిప్పర్ కార్మికులకు మాత్రమే అందించి, వారికి ప్రతి నెల రూ 100 చెల్లిం




చాలన్నారు. ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ముందస్తుగా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రైల్వే ప్రాంతా లలో పని చేయటం వలన ఇతర జిహెచ్ఎం సి పరిధిలోని ప్రాంతాలను సమయానికి శుభ్ర పరచలేక పోతున్నామన్నారు. బహిరంగ ప్రదేశాలలో చెత్తాచెదారం వేయడం వల్ల అంటు వ్యాధులు ప్రబలి ప్రజల ఆరోగ్యానికి సవాల్ గా మారుతుందని ఆవేదన వెలిబు చ్చారు. పరిసరాల అపరిశుభ్రత వల్ల ప్రజలు మలేరియా డెంగు, కలరా తదితర భయం కరమైన వ్యాధులు బారిన పడే అవకాశం ఉన్నందున చెత్త నిర్వహణ పై జీహెచ్ ఎంసీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, అయితే పరిసరాల పరిశుభ్రత విషయంలో స్థానిక ప్రజలు కూడా తమకు సహకరించా లని డీసీ జకియా సుల్తానా కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ డిఐఐ(సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్), శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాస్, జవాన్ నర్సింగ్, ఎస్ ఎఫ్ ఏలు అలీ, నవాజ్, ప్రభాకర్, చిట్టిబాబు, ఎల్లయ్య, శేఖర్ స్థానికులు కరుణాకర్, వాసంశెట్టి శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్ర చైతన్యసమితి 7వ వార్షికోత్సవం..!

ముషేరాబాద్ మేజర్ న్యూస్:గంగపుత్ర చైతన్య సమితి ఏడవ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర అధ్యక్షతన గంగపుత్ర సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్ లకు ఆత్మీయ సన్మాన సభ ఘనంగా జరిగింది.ప్రారంభోపన్యాసం చేసిన స్టీరింగ్ కమిటీ చైర్మన్ పూస సత్యనారాయణ గంగపుత్ర విచ్చేసిన బంధువులకు శుభాకాంక్షలు తెలిపి అతిథులను,మండల, జిల్లా, రాష్ట్ర గంగపుత్ర నాయకులను ఆహ్వానించారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా గంగపుత్రులు రాజకీయ చైతన్యంతో పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసినందుకు అభినందనలు తెలియజేశారు.ఓడిన వారికి అనుభవంగా తీసుకుని భవిష్యత్తులో మరింత ఎదిగేందుకు కృషి చేయాలని,గెలిచిన వారు దొరికినటువంటి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.అలాగే రాజకీయంగా ఎదగడం ద్వారా కులానికి, ప్రభుత్వానికి వారధులుగా ఉండాలని కుల నాయకులకు సూచించారు.బీసీ లలో రిజర్వేషన్ విభజన జరగపోవడం వలన బీసీలలోని పెద్ద



కులాల చేతులలోనే ఎక్కువ మంది గంగపుత్రులు ఓడిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు.కావున రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీ, మునిసిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీ ల ఏబీసీడీ వర్గీకరణ అమలు చేసి గంగపుత్రుల దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వం గంగపుత్ర కార్పోరేషన్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ , కార్పోరేషన్ కు వెంటనే చైర్మన్ ను ప్రకటించి, వెయ్యికోట్ల నిధులు కేటాయించి గంగపుత్రుల అభివృద్ధికి తోడ్పడాలని, అలాగే గంగపుత్ర ఆత్మగౌరవ భవన నిర్మాణంకు వెంటనే పదికోట్ల రూపాయలు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు ఇటువంటి కార్యక్రమం గంగపుత్ర జాతి లో ఇప్పటివరకు జరగలేదని, ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఈ సన్మాన సభను నిర్వహించిన గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా గెలుపొందిన,పోటీ చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు మెంబర్ లు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ సన్మాన సభకు గంగపుత్ర, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, తెలంగాణ గంగతెప్పోత్సవ కమిటీ అధ్యక్షులు మల్కు మహేందర్ బాబు, బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, బీసీ పొలిటికల్ ఫ్రంట్ అధ్యక్షులు బాలరాజు గౌడ్, స్టీరింగ్ కమిటీ చైర్మన్ పూస సత్యనారాయణ గంగపుత్ర, ప్రధాన కార్యదర్శి కైరంకొండ నర్సింగ్ గంగపుత్ర, ఉపాధ్యక్షులు చింతకింది రవి గంగపుత్ర, రాచకట్ల దీపక్ గంగపుత్ర,పూస శ్రీనివాస్ గంగపుత్ర, కోశాధికారి మానుకొల సురేష్ గంగపుత్ర, కార్యదర్శి ఎర్రబోయిన ప్రవీణ్, కుంట ప్రవీణ్ గంగపుత్ర, పూస రవి గంగపుత్ర శ్రీకాంత్ గంగపుత్ర ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షులు చెర్క అంజయ్య గంగపుత్ర, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కన్వీనర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉట్నూర్ బాలయ్య గంగపుత్ర , సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు బిజ్జి రాజయ్య గంగపుత్ర, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సిరికొండ రవీందర్ గంగపుత్ర, దావెల రవి గంగపుత్ర, గాజె నరేష్ గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు

## పిల్లల రక్షణ–భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాం : జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః బాలల రక్షణ–భద్రత పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన అన్నారు. బుధవారం బేగంపేట్‌లోని టూరిజం ప్లాజా హోటల్‌లో జాతీయ బాలల హక్కుల పరిరక్షణ మిషన్,హైదరాబాద్ జిల్లా యంత్రాంగం సహకారంతో విద్య,ఆరోగ్యం,జువెనైల్ జస్టిస్ చట్టం,2015,పోక్సో చట్టం–2012లు "బాలల హక్కుల సమస్యలు"పై జిల్లా స్థాయి బాలల హక్కుల సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలల రక్షణ,భద్రత,పరిరక్షణకు అనుబంధ శాఖలు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సైబర్ బెదిరింపులు,సైబర్ క్రైమ్,ఆన్‌లైన్ లాంటి మోసాలనుంచి విముక్తి పొందుటలకు ,బాధ్యతాయుతమైన ప్రవర్తనపై విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం మన బాధ్యతఅని ఆమె చెప్పారు. ప్రారంభంలో ఎన్‌సిపిసిఆర్ సీనియర్ సాంకేతిక నిపుణుడు పరేష్ షా,రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యులు అపర్ణ, వందన,ఉమెన్ సేఫ్ట్ డి.సి.పి. లావణ్య నాయక్‌లతోకల్సి జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి జ్యోతి ప్రజ్వలన గావించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో పిల్లలకు బెదిరిపులు,నిర్లక్ష్యంవంటి సంఘటనలు,పిల్లల హక్కులను పరిరక్షణకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాఠశాలల్లో పిల్లలు ఆందోళన చెందకుండా పటిష్టమైన చర్యలతోపాటు జిల్లా యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఆన్‌లైన్ వినియోగం అత్యంత కీలకమని, ఈ విషయంలో పిల్లలు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆమె తెలిపారు. డి.సి.పి. లావణ్య నాయక్ ప్రసంగిస్తూ పాఠశాలల్లో నివారణాత్మక పోలిసింగ్,బాలల భద్రతా చేపట్టిన చర్యలపై ఆమె వివరించారు. విద్యార్థుల భద్రతా క్లబ్‌ల ఏర్పాటు,పాఠశాలల్లో అందుబాటులో ఉన్న కౌన్సిలింగ్ వ్యవస్థను తెలుపుతూ సంక్షోభంలో ఉన్న పిల్లల భరోసా కేంద్రాలద్వారా సహాయం అందిస్తున్నామన్నారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సీనియర్ టెక్నికల్ నిపుణులు పరేన్ షా ప్రసంగిస్తూ బాలల హక్కుల పరిరక్షణకు పూర్తిస్థాయిలో అంకితభావంతో పనిచేస్తున్నామని, గత ఏనిమిది నెలల్లో 30వేలకుపైగా కేసులను పరిష్కరించడంతోపాటు 2,300 మంది పిల్లలను రక్షించామని, 1800 మంది పిల్లలను పునఃపాత్రియేషన చేసినట్లు,ఎన్‌సిపిసిఆర్‌లోని నాలుగు ప్రత్యేక సెల్‌ల సహకారంతో ఇది సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యులు అపర్ణ, వందన,హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి, జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్‌రావు, డిప్యూటీ లేబర్ కమీషనర్ జాన్‌సన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ శైలజా,విద్య,పోలీస్, మహిళా,శిశు అభివృద్ధి శాఖల అధికారులు,జువెనైల్ జస్టిస్ బోర్డులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు,తల్లిదండ్రులు,పాఠశాల యాజమాన్యాలు,ఉపాధ్యాయులు,పౌర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళను ఆటపట్టించిన కేసులో వ్యక్తికి జరిమానా...జైలు శిక్ష



చార్మినార్, మేజర్ న్యూస్: మహిళను ఆటపట్టించి వేధించిన కేసులో ఓ వ్యక్తికి ఒకటవ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ దేవిరెడ్డి అభిరామ్ రెడ్డి 500 రూపాయల జరిమానా. రెండు రోజుల జైలు శిక్షను బుధవారం విధించారు. హుస్సేనీఆలం ఇన్స్పెక్టర్ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం జనవరి 7వ తేదీన మహిళను ఆటపట్టించి వేధించిన కేసులో నాంపల్లి స్పెషల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఆరుగురు వ్యక్తులను హుస్సేనలం పోలీసులు హాజరుపరిచారు. ఉదయ్ కిరణ్ ఓ మహిళను ఫోన్లో వేధించడంతో పోలీసులు బి ఎన్ ఎస్ 292. 70సి సెక్షన్లుగా కేసు నమోదు చేసి కోర్టులో సాక్షాదారాలను ప్రవేశపెట్టరు. నిందితుడు కి న్యాయమూర్తి 500 జరిమానా. రెండు రోజుల జైలు శిక్షను విధించారు. ,కేసులో అన్ని సాక్షాదారాలను సేకరించి నిందితుడికి శిక్ష పడేవిధంగా కృషి చేసిన కోర్టు కానిస్టేబుల్ భవ్యాను ఇన్స్పెక్టర్ ఆంజనేయులు అభినందించారు.

## సంక్రాంతి పండుగ నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక సమావేశం

### ఏపీఎస్ ఆర్టీసీ,టిఎస్ఆర్టిసి,ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులతో ట్రాఫిక్ డీసీపీ సమావేశం





మియాపూర్,మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యం దృష్ట్యా బుధవారం ఎస్ వి ఎం గ్రాండ్ హోటల్, అల్విన్ ఎక్స్ రోడ్ వద్ద డీసీపీ మెడ్చల్ ట్రాఫిక్ రంజన్ రత్న కుమార్, ఏడీసీపీ వీరన్న ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు,ఏపీఎస్ ఆర్టీసీ,టిఎస్ఆర్టిసి అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో డీసీపీ ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు ఏపీఎస్ ఆర్టీసీ,టిఎస్ఆర్టిసి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు:బస్సులు కేవలం కేటాయించిన బస్ స్టాప్‌ల వద్ద మాత్రమే ఆగాలి. ప్రయాణికులను ఎక్కించుకుని వెంటనే బస్సులు కదిలించాలి.మద్యం సేవించి వాహనాలు నడిపే డ్రైవర్లను అనుమతించరాదు. దీనిపై ట్రావెల్స్ యజమానులు ప్రత్యేక బాధ్యత వహించాలి. బస్సులను రహదారిపై ఒకే వరుసలో మాత్రమే పార్కింగ్ చేయాలి. పక్కపక్కన నిలపరాదు.ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల నుంచి పికప్ పాయింట్లను సాధారణ ట్రాఫిక్ ఉన్న ప్రాంతాలకు మార్చాలి.మియాపూర్ చౌరస్తా వద్ద ఉన్న ప్రైవేటు బస్సుల పికప్, డ్రాప్ పాయింట్లను మియాపూర్ మెట్రో బస్ స్టాప్ వద్దకు మార్చాలని ఆదేశించారు. ప్రయాణికుల సౌకర్యార్థం హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలి.ఈ ఆదేశాలను పాటించి ట్రావెల్స్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏసీపీ ట్రాఫిక్ కూకట్‌పల్లి వెంకటయ్య,ఏసీపీ ట్రాఫిక్ బాలానగర్ గిరి ప్రసాద్,ఏసీపీ ట్రాఫిక్ మెడ్చల్ వెంకట్ రెడ్డి,కేపిహెచ్‌బి, కూకట్‌పల్లి, జీడిమెట్ల, అల్వాల్, మెడ్చల్, బాలానగర్, ఆర్సీపురం, కొల్లూర్ ట్రాఫిక్ ఎస్ హెచ్ ఓ లు పాల్గొన్నారు.

## ఆహ్వాన పత్రిక అందజేత



హయత్ నగర్, మేజర్ న్యూస్: క్షయ క్షేత్ర పీఠాధిపతి, పరమ పూజ శివ స్వామీజీ ధర్మో రక్షతి రక్షిత ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా సామూహిక కార్యక్రమానికి హాజరుకావాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాసు ఆహ్వాన పత్రిక అందజేశారు. బుధవారం నాగోల్ లోన ఆయన నివాసానికి వచ్చి కార్యక్రమం విశేషాలను వివరిస్తూ ఆహ్వాన పత్రికను అందించారు.

## రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రత

### - పండుగ సీజన్‌లో ప్రయాణీకుల రద్దీపై సమీక్ష



హైదరాబాద్,మేజర్ న్యూస్ : దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రత, పండుగ రద్దీని నిర్వహించడంపై కోసం తీసుకోవలసిన చర్యలపై సమగ్ర సమీక్షా సమావేశాన్ని సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్ , వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు మొత్తం 6 డివిజన్లు సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు మరియు, నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డి.ఆర్.ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రాబోయే సంక్రాంతి పండుగ సీజన్‌కు రద్దీని క్రమబద్ధకరించే సన్నాహాలపై సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ప్రధానంగా దృష్టి సారించారు. విభాగాల మధ్య సమన్వయాన్ని నిర్ధారించడంపై ఆయన నొక్కిచెప్పారు. ప్రయాణీకుల రాకపోకలను సాఫీగా సాగించడానికి ఆర్.పి.ఎఫ్, టికెట్ తనిఖీ సిబ్బందితో కూడిన గ్రౌండ్ ఆపరేషన్స్ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జనరల్ మేనేజర్ ముఖ్యంగా ట్రాక్ నిర్వహణ పనులు, షంటింగ్ కార్యకలాపాలు మొదలైన వాటిని నిర్వహిస్తున్నప్పుడు క్షేత్రస్థాయి సిబ్బంది భద్రతా మార్గదర్శకాలను పాటించడాన్ని సమీక్షించారు. పనులు పూర్తయిన తర్వాత ట్రాక్‌ల దగ్గర ఎటువంటి నిర్మాణ సామగ్రి ఉండకుండా పర్యవేక్షకులు తగుచర్యలు తీసుకోవాలని ఆయన నొక్కి చెప్పారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ పరికరాల నిర్వహణ, క్రమం తప్పకుండా తనిఖీలు వంటి అగ్నిమాపక భద్రతా జాగ్రత్తలను సమీక్షించారు. స్టేషన్ లు, గూడ్స్ షెడ్‌లు మరియు నాన్ ఇంటర్ లాక్డ్ లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద సిసిటివి కెమెరాల ఏర్పాటు, నిర్వహణను సమీక్షించారు. జోన్వ్యాప్తంగా కొనసాగుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించి, నిర్దారించిన గడువులోపు పనులు పూర్తి చేయాలని జనరల్ మేనేజర్ డివిజన్లకు సూచించారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# నేడు మాస్ చలో యాదగిరిగుట్ట!

- బీసీల చైతన్యం కోసం ఈనెల 8,9న మాస్ శిక్షణ శిబిరం
- యాదగిరిగుట్ట అఖిలభారత పద్మశాలి సత్రంలో శిబిరం
- శిబిరం కు వెళ్లే వారికి 8వ తేదీ సాయంత్రం మాస్ కార్యాలయం నుండి బస్సు బయలుదేరుతుంది
- బీసీల చైతన్యం కోసమే శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రకటించిన మాస్ అధ్యక్షుడు కటకం నర్సింగరావు




హైదరాబాద్, మేజర్ న్యూస్: బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా మన ఆలోచన సాధన సమితి బిసి ఉద్యమాన్ని మాస్ ఆధ్వర్యంలో ఈనెల 8 9 తేదీలలో బీసీల చైతన్య శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు మన ఆలోచన సాధన సమితి మాస్ అధ్యక్షుడు కటకం నర్సింగరావు తెలిపారు. బిసిల ఐక్యతే ఆయుధం అందుకోండి రాజ్యాధికారాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సోదరులు సోదరీమణులు తెలియజేస్తున్న బీసీలు 2026వ సంవత్సరం నూతన కమిటీలను నియామక పత్రం ప్రారంభమైంది మన హక్కుల సాధన కోసం మన భావితరాల భవిష్యత్తు కోసం మనం అందరం ఒకే తాటిపైకి రావలసిన సమయం ఆసన్నమైందన్నారు. బీసీలకు జరగాల్సిన న్యాయం మన ఐక్యతతోనే సాధ్యం అవుతుంది చైతన్యవంతులైన బీసీ బిడ్డలు ఈ కమిటీలలో భాగస్వామ్యం కావాలని మన గోంతుకను మరింత బలంగా వినిపించాలని కోరుతున్న మనం ఎంతో మనకంత వాటా రిజర్వేషన్ వచ్చేవరకు ఉద్యమాలను బలోపేతం గట్టిగా చేద్దాం అని స్పష్టం చేశారు. అందుకే మన ఆలోచన సాధన సమితి బిసి ఉద్యమం మొదలై సంవత్సరం అయిన సందర్భంగా మా యూనిట్ సభ్యులందరూ కలిసి బీసీల అందరిని కలుపుకుంటూ యాదగిరిగుట్టలో పద్మశాలి సత్రంలో జనవరి 8, 9 తేదీలలో శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో అనేక ముఖ్యమైన బీసీ అంశాలపై చర్చ జరుగుతుంది అలాగే భవిష్యత్ కార్యాప్రణాళికలు కూడా ఇక్కడే రూపొందించబడతాయన్నారు. నాయకత్వ లక్షణాలు ఆర్గనైజేషన్ నైపుణ్యాలు మరియు ఇతర అనేక విషయాలు ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ శిక్షణ శిబిరం మనందరికీ ఎంతో ఉపయోగకరమైన కార్యక్రమం అందరూ వినియోగించుకోవాలి అని ఆయన కోరారు. కావున యువకులు, మేధావులు మహిళలు ఉత్సాహవంతులైన బీసీలందరూ పాల్గొనవలసిందిగా కోరారు. యాదగిరిగుట్ట శిబిరానికి వస్తున్న బీసీ ఉద్యమకారుల కోసం ఎనిమిదో తేదీ సాయంత్రం ఐదు గంటలకు మాస్ కార్యాలయం నుండి బస్సు సౌకర్యం కలదు ఆసక్తి గలవారు వెంటనే సంప్రదించి మా సామాజిక శక్తిని చాటి చెప్పడానికి ముందుకు రావాలని కోరుతున్న మన సామాజిక శక్తిని చాటి చెప్పడానికి ముందుకు రావాలని కోరుతున్నాం మా నినాదం ఐక్యంతో పోరాటం చేయడమే. రాజ్యాధికారం సాధించడం మా శిబిరం కు వచ్చి విజయవంతం చేయాలని వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు, ఉపాధ్యక్షురాలు దుర్గారాణి తెలిపారు.

# ఆకాశవాణి న్యూస్ రీడర్ల ఆత్మీయ సమ్మేళనం

- ఆరు దశాబ్దాలుగా రేడియో న్యూస్ రీడర్లుగా పనిచేసిన వారందరూ కలిసిన వేళ
- తురగ ఫౌండేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ



హైదరాబాద్, మేజర్ న్యూస్: దాదాపు గత ఆరు దశాబ్దాలుగా రేడియో న్యూస్ రీడర్లు గా పనిచేసిన, ప్రస్తుతం చేస్తున్న ప్రముఖ, వర్ధమాన గళ కళాకారులందరినీ ఒక వేదిక పైకి తెచ్చి, అభినందించి, ప్రోత్సహించి, సత్కరించుకోవాలన్న చిరకాల స్వప్నం సాకారమయ్యింది. తురగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నాంపల్లి లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఉన్న డాక్టర్ నందమూరి తారక రామారావు కళా మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణా సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి, సీనియర్ క్యాజువల్ న్యూస్ రీడర్, డాక్టర్ జె.చెన్నయ్య అధ్యక్షత వహించారు.

న్యూఢిల్లీ ఆకాశవాణి కేంద్రంలో ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ గా పనిచేసిన ఎన్. వేణుధర్ రెడ్డి విశిష్ట అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుంచీ వార్తలు ప్రసారం చేస్తున్న ఆకాశవాణి ప్రతి రోజు వందకు పైగా దేశ, విదేశీ భాషల్లో వార్తలను అందిస్తోందని తెలియజేశారు.

ఆకాశవాణి న్యూఢిల్లీ కేంద్రం నుంచి తెలుగు వార్తలు చదివి ఎందరో శ్రోతలకు అభిమాన రేడియో న్యూస్ రీడర్ గా పేరుగాంచిన కందుకూరి సూర్యనారాయణ గౌరవ అతిథిగా పాల్గొని వర్ధమాన న్యూస్ రీడర్లను ఎంతో అభిమానంతో, ఆత్మీయంగా పలకరించి, సత్కరించారు. ప్రముఖ సాహితీ వేత్త, ఆకాశవాణి శ్రోతలకు, దూరదర్శన్ ప్రేక్షకులకు అభిమాన వక్త వోలేటి పార్వతీశం ప్రత్యేక అతిథిగా పాల్గొని అలనాటి ఆకాశవాణి న్యూస్ రీడర్ల గురించి, వార్తా ప్రసారాల గురించి సోదాహరణంగా వివరించారు. ఆకాశవాణి ఢిల్లీ, హైదరాబాద్ కేంద్రాల్లో తెలుగు న్యూస్ రీడర్ గా సేవలందించి ఇటీవల పదవీ విరమణ చేసిన గద్దే దుర్గారావు తన అనుభవాలతో రచించిన వార్తా ప్రస్తానం పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గద్దె దుర్గారావు దంపతులను అతిథులతో పాటు, సహ న్యూస్ రీడర్లు, ఆకాశవాణి సిబ్బందితో పాటు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఆకాశవాణి అభిమాన శ్రోతలు ఘనంగా సన్మానించారు.70 మందికి పైగా వార్తా ప్రయోక్తలను, వార్తా అనువాదకులను, సంపాదకులను ఒకే వేదిక మీద సత్కరించారు. గౌరవ



సత్కారం అందుకున్న వారిలో న్యూస్ రీడర్లు కందుకూరి సూర్యనారాయణ, ప్రయాగ రామ కృష్ణ, అడ్డంకి శ్రీరాం కుమార్, జయ ప్రకాష్, నరేంద్ర చంద్ర, పి.వి.రామ్మోహన్ నాయుడు, మొహమ్మద్ షరీఫ్, సింగం కృష్ణ మోహన్, జి.ఎస్.ప్రసాద రెడ్డి, పద్మజా రాంబాబు, అయాచితుల రవికిశోర్, ఎం.కె.ఆర్.ఆశాలత, పోణంగి బాల భాస్కర్, ఆరవిల్లి జగన్నాథ స్వామి, జె. చెన్నయ్య, తురగా ఉషా రమణి, చంద్ర మోహన్, వెంపటి కామేశ్వర రావు, చిరువేలు రఘురాం, మార్పు గోపినాథ్, పి.వి.ఎల్.ఎన్.మురళీ కృష్ణ, లక్కరాజు నిర్మల్, డాక్టర్ రాయారావు సూర్యప్రకాశరావు, భమిడిపాటి శరత్ జ్యోత్స్న, ముంజాల తిరుపతి, రామ ఫణి, ఫణి కుమార్,బిందు మాధవి, సతీష్, సకల నవీన్ చంద్ర, లక్ష్మీ ప్రసూన, నీలాల శరణ్య, పద్మ కళ మొదలైన వారు ఉన్నారు. అలాగే రిపోర్టర్లుగా, అనువాదకులుగా సేవలందించిన చల్లా అనంత పద్మనాభ స్వామి, నందిరాజు రాధాకృష్ణ, రాజనాల బాలకృష్ణ, పద్మనాభ రెడ్డి, హనుమంతరావు, అమరయ్య, పంతంగి శంకర్, పులిపల్పుల ఆనందం, గోపరాజు నారాయణరావు, తుర్లపాటి నాగభూషణరావు, ఆర్.ఉమామహేశ్వర రావు, టి.ఎస్.ఎన్.మూర్తి, లక్ష్మీ సుధ, రాజేష్, గణేష్ మొదలైన వారు సత్కారం అందుకున్నారు. వార్తా విభాగంలో 35 సంవత్సరాలకు పైగా స్టెనో గా, సూపరింటెండెంట్ గా పనిచేసిన శ్రీమతి విజయలక్ష్మి చేసిన సేవలను అందరూ కొనియాడారు. కొన్ని రోజుల క్రితం ఆకాశవాణి తెలుగు న్యూస్ రీడర్ గా పదవీ విరమణ పొందిన గద్దె దుర్గారావు, ను, సూత్రధారులు, తురగా ఫౌండేషన్ నిర్వాహకులు ప్రస్తుతం హైదరాబాద్ కేంద్రం లో న్యూస్ రీడర్ గా పనిచేస్తున్న తురగా ఉషారమణి, వారి సోదరి ప్రముఖ ఆర్కిటెక్ట్ వసంత శోభ బృందం బహుధా అభినందనీయులు. రేడియో న్యూస్ రీడర్లు అక్కరాజు నిర్మల్, శరత్ జ్యోత్స్న వ్యాఖ్యాతలుగా వ్యవహరించగా, మరో న్యూస్ రీడర్ ముంజాల తిరుపతి వందన సమర్పణ అనంతరం విందు భోజనంతో ఆకాశవాణి న్యూస్ రీడర్ల ఆత్మీయ సమ్మేళనం జనరంజకంగా సుసంపన్నమయ్యిందని చెప్పవచ్చు.

# అభినందన



రచయిత్రి యలవర్తి అనురాధ,రిటైర్డ్ బ్యాంక్ అధికారి శ్రీరామచంద్ర వరప్రసాదరావులను సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆత్మీయంగా సత్కరించారు. ఈ వేడుక భాగ్యనగర్ బ్యాంకర్స్ గ్రూప్ 6వ వార్షికోత్సవ వేడకలో జరిగింది. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ప్రతిభ!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఏవీ కాలేజీ ఆర్ట్స్ సైన్స్‌కామర్స్ యూనిట్1 వాలెంటీర్లు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ తమ ప్రతిభ చాటుతున్నారు. సాయిఅన్నదానం కార్యక్రమంలో పాల్గన్నారు. మర్రిచెన్నారెడ్డి రాక్‌గార్డెన్స్ ఇందిరాపార్కు వద్ద ఈ వేడుక జరిగింది. యూనిట్ ఇన్‌ఛార్జ్ బి.గణేష్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. రాకేశ్, యశ్వంత్, వరుణ్, రుషిక, సౌమ్య, మౌనిక, శ్రీలత, రేణుక, సుష్మ, వరుణ్య,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విజయవంతం చేసారు.

# 'శ్రీరామాంజనేయ యుద్ధం' పద్యనాటకం ప్రదర్శన!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో శ్రీస్నేహ కళానాట్యమండలిచే శ్రీరామాంజనేయ యుద్ధం పద్యనాటకం ప్రదర్శించారు. భారత వికాస్ పరిషత్(కూకట్‌పల్లి)లో ప్రదర్శించారు. రాముడిగా నారాయణస్వామి, ఆంజనేయుడుగా గుంపుల సుదర్శన్ ,అల్లూరి సీతారామరాజుగా ఎం.అర్జున్‌రావు,ఛత్రపతి శివాజీగా బి.వెంకటస్వామి గా నటించారు. నారాయణస్వామి దంపతులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. కొట్టెవెంకటాచారి, తోట సత్యనారాయణ, బాబురాజు ఆధ్వర్యంలో సీనియర్ కళాకారులను ఆత్మీయంగా సత్కరించారు.

# 'ఏటేటా మన ఇంట ఈ పండుగ జరగాలి!!'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :శ్రీనటరాజ గాన కళావేదిక ఆధ్వర్యంలో సినీసంగీత విభావరి-83 ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సిటీ కల్చరల్‌సెంటర్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. "ఆనాటి హృదయాల ఆనందగీతం ఇదేలే!ఏటేటా మన ఇంట ఈ పండుగ జరగాలి"-శీర్షికన ఈ వేడక జరిగింది. తెలుగు హిందీ సినీ చిత్రగీతాలను గాయనీ గాయకులు ఆలపించారు. సంస్థ వ్యవస్థాపకులు కొప్పరపు వెంకటరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మధు, శివరాం,ప్రసాద్,వి.రమేశ్, జి.రామకృష్ణ,శారద, ఎస్,అనురాధ,సోనిప్రియ,భువన రాధారాణి-పాటలను ఆలపించారు. మల్లెపూల వెంకటరమణ, రొయ్యూరు శేషసాయి,యస్‌యన్ చంద్రశేఖర్ తదితరులు అతిథులుగా హాజరయ్యారు.

# నాగార్జున కాలనీలో పైప్ లైన్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్
## రాగుల కార్పోరేటర్‌ను సత్కరించిన కాలనీ వాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:వనస్థలిపురం డివిజన్ పరిధిలోని నాగార్జున కాలనీలో చేపట్టిన పైప్ లైన్ పనులకు బుధవారం కార్పోరేటర్ రావుల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు చంద్రరెడ్డి, వైస్ ప్రసిడెంట్ మేకల లక్ష్మణ్, జనరల సెక్రటరీ వి.రామక్రిష్ణారెడ్డి, వైస్ ప్రసిడెంట్ చంద్రశేఖర్, బాలరాజుగౌడ్, జక్కిడి సురేందర్‌రెడ్డి, ఎం.రమేష్, బిక్షంరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, కిరణ్‌కుమార్, మాజీ అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, క్రిస్టియన్ కాలనీ అధ్యక్షుడు హరీందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కార్పోరేటర్‌ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్ఎస్ఎస్ శిబిరాల్లో వాలంటీర్ల కార్యక్రమం










హయత్ నగర్, మేజర్ న్యూస్: హేయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఎంఎస్-ఎస్ యూనిట్లు 1, 2 వాలంటీర్లు బుధవారం పసుమాముల, కళానగర్ లో ప కార్యక్రమా నిర్వహించారు. జాతీయ నాయకుల విగ్రహా ఉన్న పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. సైబర్ మోసాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్, అసోసియేట్ ప్రొఫెసర్ నోముల వెంకటేశ్వర్లు పాల్గొని వ్యక్తిత్వ వికాసం పై వాలంటీర్లకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యాదగిరి రెడ్డి, శారదా దేవి, ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీలత తదితరు పాల్గొన్నారు.

## శత జయంతి



అచ్చి వేణు గోపాలాచారి శత జయంతి వేడుకలు త్యాగరాయ గానసభలో ప్రారంభమయ్యాయి.డా. కేవీ రమణా చారి ముఖ్య అతిధిగా హాజరయ్యారు: ముషీరాబాద్ మేజర్ న్యూస్

## యువకునికి ఫైనాన్స్ సంస్థ రికవరీ ఏజెంట్ల వేధింపులు

**నిందితుల పై కేసు నమోదు చేసిన పంజాగుట్ట పోలీసులు.**

సోమాజిగూడ/మేజర్ న్యూస్: జగద్గిరిగుట్టకు చెందిన యువకుడిని ఫైనాన్స్ సంస్థ రికవరీ ఏజెంట్లు తీవ్రంగా వేధింపులకు గురించేసినట్లు బాధితుడు ఆరోపణల మేరకు పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. హనుమాన్ నగర్ లో నివాసం ఉంటున్న, అయ్యవారిపల్లి బాలరెడ్డి అనే యువకుడు ఈ మేరకు పంజాగుట్ట పోలీసులకు చేసిన ఫిర్యాదు ప్రకారం, 2023 డిసెంబర్ 18న తాను మొబైల్ కొనుగోలు కోసం పంజాగుట్ట లోని ఫైనాన్స్ సంస్థ ద్వారా వాయిదా పద్ధతిలో రుణం తీసుకున్నారు. మొత్తం పదహారు వాయిదాల్లో పదమూడు వాయిదాలు బ్యాంకు ఖాతా నుంచి క్రమంగా కట్ అయ్యాయని, మిగిలిన మూడు వాయిదాలు ఫైనాన్స్ సంస్థ సాంకేతిక లోపం కారణంగా కట్ కాలేదని బ్యాంకు అధికారులు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై సోమాజిగూడ లోని ఫైనాన్స్ కార్యాలయాన్ని సంప్రదించినా సరైన స్పందన లేదని, ఆఫీసులో విచారించేందుకు వచ్చిన సమయం లో కూడా తనను అసభ్య పదజాలం తో దుశించారాని ఆరోపించారు. అయితే గత నెల నుంచి ఫైనాన్స్ సంస్థ రికవరీ ఏజెంట్లు పదే పదే ఫోన్ చేసి డబ్బులు చెల్లించాలని బెదిరిస్తున్నారని, అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా తన ఇంటి యజమానిని, బంధువులను, కార్యాలయ సిబ్బందిని కూడా సంప్రదించి అవమానకరంగా మాట్లాడారని తెలిపారు. దీంతో తన పరువు నష్టం జరిగిందని, మానసిక వేధింపులకు గురయ్యానని ఆయన వాపోయారు.ఈ ఘటనల కారణంగా తన ఇంటి యజమాని కూడా తనపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇ మొత్తం రికవరీ ఏజెంట్ల వేధింపుల వల్లేనని బాధితుడు ఆరోపించారు. సంబంధిత రికవరీ ఏజెంట్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. బాధితుని ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు విచారణ ప్రారంభించారు.

# మహిళాభ్యుధయానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**★గ్రామ మహిళాసమాఖ్య సమావేశంలో కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 07): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళాభ్యుధయానికి పెద్దపీట వేస్తున్నదని మాడ్గుల మండలం కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేసే సంక్షేమపథకాలు అందడానికి 18యేండ్లు నిండిన ప్రతి మహిళ విధిగా స్వయం సహాయం సంఘాల్లో సభ్యురాలుగా చేరాలని ఆమె కోరారు.ఈ మేరకు కొల్కులపల్లి గ్రామపంచాయతిలో బుధవారం గ్రామ మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించగా సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాశక్తి పథకం ద్వారా మహిళలకు బ్యాంకుల ద్వారా అందిస్తున్న వడ్డీలేని రుణాలు, ఆర్థిక స్వావలంభనకు ఆర్టీసి బస్సుల కేటాయింపు తదితర పథకాల గురించి వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం కల్పిస్తున్న ప్రయోజనాలను పొందాలంటే స్వయంసహాయ సంఘంలో సభ్యురాలిగా ఉండడం వల్ల సంక్షేమ పథకాలతో పాటు ఇన్సూరెన్స్, మహిళా క్యాంటీన్ తదితర ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. అనంతరం ఏపిఎమ్ శోభ, సిసిలు, గ్రామ మహిళాసమాఖ్య సభ్యులు సర్పంచ్ అనురాధకిషన్‌రెడ్డిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి నవీన్, సీసీలు రమాదేవి, సంతోష, విఓఏలు శ్రీను, శ్రీశైలం, స్వయం సహాయక సంఘం సభ్యురాండ్లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అరెస్ట్





హయత్ నగర్, మేజర్ న్యూస్: మహిళ మృతికి కారణమైన వ్యక్తిని నాగోల్ పోలీసు అరెస్టు చేశారు. వారు తెలిపిన వివరా ప్రకారం.. ఈనెల 5వ తేదీన 3:30 లోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఓవర్ హెడ్ ట్యాంక్ పై నుండి ఓ మహిళ దూకి గాయాలపాలై చికిత్స పొందుతూ మృతి చెందింది. ప్రేమిస్తున్నానంటూ వెంటపడి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన మహేష్ అనే ఆటో డ్రైవర్ పై ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు సదరు మహిళ మృతికి కారణమైన సభావాత్ మహేష్ అనే యువకుడిని నాగోల్ పోలీసు బుధవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు.

## వనమైసమ్మ దేవాలయ అభివృద్ధికి బికెఆర్ దంపతుల తోడ్పాటు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 07): మాడ్గుల , చింతపల్లి మండలాల సరిహద్దున పోలెపల్లి గేట్ రామ్‌నగర్ వద్ద నిర్మితమైన వనమైసమ్మ ఆలయాన్ని బుధవారం మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా గర్భగుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బికెఆర్ దంపతులు మాట్లాడుతూ వనమైసమ్మ దేవాలయ అభివృద్ధికి తమవంతుగా గ్రానైట్ రాయితో ఆలయ ప్రహరీగోడ నిర్మింపజేస్తామని బుధవారం 50వేల రూపాయల విరాళాన్ని ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయనిర్మాణానికి తోడ్పాటునిచ్చిన ఏఎమ్‌సి మాజీ చైర్మన్, కొల్కులపల్లి సర్పంచ్ దంపతులను ఆలయ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మహిళలను ఆకట్టుకుంటున్న ఇందిరమ్మ చీరలు

**★ఆర్కపల్లిలో మహిళాగ్రూపుల సభ్యురాండ్లకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 07): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా స్వయం సహాయకసంఘాల సభ్యురాండ్లకు పంపిణీ చేస్తున్న చీరలు మహిళలనందరిని ఆకట్టుకుంటున్నాయని మాడ్గుల మండలం ఆర్కపల్లి సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి అన్నారు. ఒకరికి ఒకలాగా, మరొకరికి వేరేలా ఉండకుండ ప్రతి సభ్యురాలికి ఒకే రంగు, ఒకే డిజైన్‌తో నాణ్యతతో కూడిన ఇందిరమ చీరలు పంపిణీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని సర్పంచ్ పేర్కొన్నారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా సరఫరా చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఆర్కపల్లి ఉపసర్పంచ్ తోలు రవీందర్‌తో కలిసి సర్పంచ్ భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా గ్రూపుల సభ్యురాండ్లు, స్థానికులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌కు సన్మానం

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జనవరి 7): దుద్యాల్ మండలం కుదురుమళ్ల గ్రామ సర్పంచ్ లాలప్పను గ్రామానికి చెందిన సదాశివలింగం సన్మానించారు. బుధవారం తాండూర్‌లో లాలప్ప నివాసంలో ఆయనను కలిసి శాలువాతో సన్మానించారు. అదే విధంగా మాజీ సర్పంచ్ రఘుపతి, వార్డు సభ్యుడు రమేశ్‌గౌడ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, మాధవరావు, భీములు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్ర చైతన్యసమితి 7వ వార్షికోత్సవం..!

ముషేరాబాద్ మేజర్ న్యూస్:గంగపుత్ర చైతన్య సమితి ఏడవ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర అధ్యక్షతన గంగపుత్ర సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్ లకు ఆత్మీయ సన్మాన సభ ఘనంగా జరిగింది.ప్రారంభోపన్యాసం చేసిన స్టీరింగ్ కమిటీ చైర్మన్ పూస సత్యనారాయణ గంగపుత్ర విచ్చేసిన బంధువులకు శు భాకాంక్షలు తెలిపి అతిథులను,మండల, జిల్లా, రాష్ట్ర గంగపుత్ర నాయకులను ఆహ్వానించారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా గంగపుత్రులు రాజకీయ చైతన్యంతో పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసినందుకు అభినందనలు తెలియజేశారు.ఓడిన వారికి అనుభవంగా తీసుకుని భవిష్యత్తులో మరింత ఎదిగేందుకు కృషి చేయాలని,గెలిచిన వారు దొరికినటువంటి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.అలాగే రాజకీయంగా ఎదగడం ద్వారా కులానికి, ప్రభుత్వానికి వారధులుగా ఉండాలని కుల నాయకులకు సూచించారు.బీసీ లలో రిజర్వేషన్ విభజన జరగపోవడం వలన బీసీలలోని పెద్ద కులాల చేతులలోనే ఎక్కువ మంది గంగపుత్రులు ఓడిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు.కావున రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీ, మునిసిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీ ల ఏబీసీడీ వర్గీకరణ అమలు చేసి గంగపుత్రుల దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వం గంగపుత్ర కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ , కార్పొరేషన్ కు వెంటనే చైర్మన్ ను ప్రకటించి, వెయ్యికోట్ల నిధులు కేటాయించి గంగపుత్రుల అభివృద్ధికి తోడ్పడాలని, అలాగే గంగపుత్ర ఆత్మగౌరవ భవన నిర్మాణంకు వెంటనే పదికోట్ల రూపాయలు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు ఇటువంటి కార్యక్రమం గంగపుత్ర జాతి లో ఇప్పటివరకు జరగలేదని, ఎన్నో వ్యయప్రయాసలకోర్చి సభ్యులకు ధన్యవాదములు తెలిపారు.